Sweken IT Solutions
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES
PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం,
పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ
పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 134 విశాఖపట్నం, 6 మార్చి 2025 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

### ఎమ్మెల్సీ అభ్యర్థిగా

## నాగబాబు పేరు ఖరారు



**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సోదరుడు, జనసేన నేత నాగబాబు పేరు ఖరారైంది. ఎమ్మెల్యే కోటా అభ్యర్థిగా ఆయన పేరును జనసేన అధినేత పవన్ ఖరారు చేశారు. నామినేషన్ వేయాలని నాగబాబుకు ఆయన సమాచారం ఇచ్చారు.

కొద్దిరోజుల కిందట ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో రెండు తెదేపా, ఒకటి భాజపా తీసుకున్నాయి. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక సమయంలో నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోబోతున్నట్లు తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించారు. పవన్ కల్యాణ్ కోరిక మేరకు తొలుత ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానం ఆయన కోసం కేటాయించారు. తీరా శాసనమండలి ఎన్నికల షెడ్యూలు వెలువడిన తరువాత నాగబాబుకు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వనున్నట్లు ప్రచారం జరిగింది. కానీ, తాజాగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగానే నాగబాబు పేరును ఖరారు చేశారు.

### ఇంట్లో చదువుకునే

## బిడ్డలందరికీ తల్లికి వందనం

### శాసనసభలో మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ



**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభలో వైసిపి సభ్యులు పంపిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... తల్లికి వందనం పథకానికి సంబంధించిన గైడ్ లైన్స్ త్వరలో ఇస్తాం. బడ్జెట్ లో రూ.9407 కోట్లు ఈ పథకానికి కేటాయించాం. గత ప్రభుత్వంలో వారు సంవత్సరానికి 5,540 కోట్లు కేటాయించారు, గతంతో పోలిస్తే ఇది 50శాతం అధికం. ఎన్నికలకు ముందుకు బాబు సూపర్- 6 అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తల్లికి వందనం పథకాన్ని ఆనాడు చంద్రబాబుగారు ప్రకటించారు. భారతదేశంలో రీప్లేస్ మెంట్ రేట్ లో తమిళనాడు తర్వాత స్థానంలో ఎపిలో ఉంది. మేనెలలో తప్పనిసరిగా ఇంటిలో ఎంతమంది చదువుకునే బిడ్డలు ఉంటే అంతమందికి పథకాన్ని వర్తింపజేస్తామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

### భోగాపురం- విశాఖ మధ్య

## రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్లు అవశ్యం

### లేకుంటే ట్రాఫిక్ నరకప్రాయమే
### అసెంబ్లీలో భీమిలి ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** బి భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చే నాటికి రోడ్లు, ఫ్లయి ఓవర్లు వంటి మౌలిక సౌకర్యాలను సమాంతరంగా అందు బాటులోకి తీసుకురావాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ పీక్ అవర్స్ లో హనుమంతవాక జంక్షన్, మధురవాడ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ నిత్యం ప్రజలకు నరకప్రాయంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అనుకున్న

(మిగతా 2లో)

### విజయసాయి కుమార్తె కంపెనీ నుంచి

## ఆ ఖర్చంతా రాబట్టాలి



### భీమిలి బీచ్ వద్ద అక్రమ నిర్మాణాలపై హైకోర్టు ఆదేశం

**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** విశాఖపట్నంలోని భీమిలి బీచ్ వద్ద అక్రమ నిర్మాణాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా గోడ నిర్మాణం చేపట్టడంపై ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

(మిగతా 2లో)

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

### సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఈ నెల 5, 6వ తేదీల్లో జిల్లాలో జరగబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 5వ తేదీ రాత్రికి ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నగరానికి చేరుకుంటారని, మరుసటి రోజు 6వ తేదీన గీతం యూనివర్సిటీలో జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని కావున సంబంధిత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు సెక్యూరిటీ పరమైన అంశాల్లో పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ప్రయాణించే దారిలో రోడ్లపై బ్యానర్లు, విద్యుత్ తీగలు, పోస్టర్లు తొలగించాలని జీవీఎంసీ, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విశాఖ ఎయిర్ పోర్టు వద్ద స్వాగతం, వీడ్కోలుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ చేసుకోవాలని విశాఖపట్టణం ఆర్డీవోకు సూచించారు. ఆయా శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

సమావేశంలో డీసీపీ అజిత, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, డిప్యూటీ కలెక్టర్ సత్తిబాబు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు

(మిగతా 2లో)

## మహిళలు యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి : ఎంపీ శ్రీభరత్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ప్రతి మహిళ యువ పారిశ్రామికవేత్తగా ఎదగాలని అప్పుడే సమాజం ప్రగతి వైపు పరుగులు తీస్తుంది అని విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం.శ్రీభరత్ అన్నారు.బుధవారం స్థానిక గాజువాక ఆటోనగర్ గ్రీన్ సిటీ సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన మెగా ఎంఎస్ఎంఈ ఔట్ రీచ్ క్యాంపును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ మహిళలు స్వయంశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని సూచిం చారు. వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చు కుని భావితరాలకు స్ఫూర్తిగా నిలవా లని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా రాణించేందుకు కావాల్సిన సహకారాన్ని ప్రభుత్వాలు అందిం చేందుకు సిద్ధమవుతున్నాయని చెప్పారు. రుణాల మంజూరు విషయంలో యూ నియన్ బ్యాంక్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ (ముంబై) బిజూ వాసుదేవన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు బ్యాంక్ నుంచి ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో విశాఖలో నారీశక్తి బ్రాంచ్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలతో ఆర్థికాభివృద్ధి చెంది సకాలంలో బ్యాంకుకు చెల్లించాల్సిన రుణాలను చెల్లించాలని సూచించారు.అనంతరం పలువురు మహిళలకు కొత్తగా రుణాలకు సంబంధించి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్లు షాలిని మీనన్,వి ఆదిశేషులు,రీజనల్ హెడ్ ఆర్ నరసింహ కుమార్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన మహిళలతో సమావేశ మందిరం కిక్కిరిసిపోయింది.

## సీఎంను కలిసిన ఎమ్మెల్సీ శ్రీనివాసులు



**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఉండవల్లి నివాసంలో సీఎంను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన విజయానికి అన్ని విధాలా సహకరించినందుకు సీఎంకు, కూటమికి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులును సీఎం అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారిని అన్ని వేళలా గౌరవిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. టీచర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాలసీల రూపకల్పన విషయంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుంటున్నామని సీఎం అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన బోధనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. సీఎంను కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, పీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య, ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలజీ, అప్టా రాష్ట్ర అధ్యక్షులు ఏజీఎస్ గణపతి రావు, ఎస్టీయు విశాఖ జిల్లాకార్యదర్శి ఇ.పైడి రాజు, ఏపీటీఎఫ్ రాష్ట్ర

(మిగతా 2లో)

## కేంద్రంపై దక్షిణాది కన్నెర్ర!

### డీలిమిటేషన్పై 56పార్టీల కీలక భేటీ



**ఢిల్లీ, (విశాఖ సమాచారమ్):-** డీలిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం వర్సెస్ సౌత్ స్టేట్స్ మధ్య మరోసారి రచ్చ మొదలైంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపడితే తాము తీవ్రంగా నష్టపోతామని సౌత్ స్టేట్స్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే డీలిమిటేషన్ వల్ల ఎవరికీ ఏ ఇబ్బంది ఉండదని బీజేపీ వాదిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇవాళ తమిళనాడులో నిర్వహించిన ఆల్ పార్టీ మీంటింగ్ ఆసక్తిగా మారింది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని అందువల్ల ఈ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ విషయంపై ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది.

(మిగతా 2లో)

## ఆత్మస్తుతి.. పరనిందలా బడ్జెట్ ప్రసంగం

### విపక్ష నేత వైఎస్ జగన్



**తాడేపల్లి (విశాఖ సమాచారమ్):-** ఆత్మస్తుతి - పరనింద అన్నట్లుగా కూటమి వార్షిక బడ్జెట్ ప్రసంగం ఉందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. ఆయన బుధవారం తాడేపల్లిలో గవర్నర్ ప్రసంగం, వార్షిక బడ్జెట్‌పై మీడియాతో మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టారని తెలిపారు. ఆ రెండు బడ్జెట్లలోనూ ప్రజలను చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అన్నట్లుగా బడ్జెట్ ఉందని కామెంట్ చేశారు. ఆత్మస్తుతి - పరనింద అన్నట్లుగా కూటమి వార్షిక బడ్జెట్ ప్రసంగం కొనసాగిందని అన్నారు. హామీల గురించి అడిగితే వాళ్ల దగ్గర సమాధానం లేదని ఫైర్ అయ్యారు. మొదటి బడ్జెట్‌లో హామీలకు కేటాయించింది బోడి సున్నా అని ఎద్దేవా చేశారు. రెండో బడ్జెట్‌లో కూడా అరకొరగానే కేటాయింపులు చేశారని దుయ్యబట్టారు. రెండు బడ్జెట్లలో ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేశారని ధ్వజమెత్తారు. 4 లక్షల మందికి ఉపాధి కల్పించామంటూ గవర్నర్ ప్రసంగంలో చెప్పించడం సిగ్గుచేటని అన్నారు.

సూపర్ సిక్స్ అంటూ ప్రగల్భాలు పలికి ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పారని విమర్శించారు. ప్రతి నిరుద్యోగికి రూ.3 వేల నిరుద్యోగ భృతి చెప్పారని ఆ లెక్కన 20 లక్షల మందికి నిరుద్యోగ భృతి కింద రూ.7,200 కోట్లు

(మిగతా 2లో)

# భూమి పైకి ఎప్పుడు వస్తామో తెలియట్లేదు

## సునీతా విలియమ్స్



ఇంటర్నెట్‌డెస్క్: వారం రోజుల్లో భూమి పైకి తిరిగిరావాల్సిన సునీతా విలియమ్స్ కొన్ని నెలలుగా ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. అక్కడి నుంచే పలు అంశాలపై మీడియాతో మాట్లాడారు. మూడోసారి రోదసిలోకి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ దాదాపు తొమ్మిది నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. ఆమెతో పాటు వెళ్లిన బచ్ విల్మోర్ కూడా అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. అలాగే వారిని భూమిపైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. దాంతో వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని గతంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. వీటన్నింటిపైనా ఈ వ్యోమగాములు స్పందించారు.

"మేము భూమిమీదకు తిరిగి వచ్చే విషయంలో నెలకొన్న అనిశ్చితి చాలా కష్టమైన అంశం" అని అంతరిక్ష కేంద్రం నుంచి సునీత మీడియాతో మాట్లాడారు. సుదీర్ఘంగా తాము అంతరిక్షంలో ఉండిపోవడం వల్ల వ్యక్తమవుతోన్న ఆందోళనలను తోసిపుచ్చినప్పటికీ.. భూమిపై ఉన్న ప్రజలపై ఈ ప్రభావం ఉంటుందని విలియమ్స్, విల్మోర్ అంగీకరించారు. 2030లో అంతరిక్ష కేంద్రం జీవితకాలం పూర్తయిన తర్వాత నాసా, అంతర్జాతీయ భాగస్వామ్య దేశాలు దాన్ని కక్ష్య నుంచి వేరు చేయనున్నాయి. అప్పటికంటేముందే ఐఎస్ఎస్‌ను రిటైర్ చేయాలని ఇటీవల మస్క్ ప్రతిపాదించారు. "ఇప్పుడు అత్యున్నత దశలో ఉన్నాం. నిష్క్రమించడానికి సరైన సమయం కాదని నేను భావిస్తున్నాను" అని విలియమ్స్ అభిప్రాయం వ్యక్తంచేశారు.

ఐఎస్ఎస్‌లో చిక్కుపోయిన వారిని బైడెన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్న విమర్శలపై విల్మోర్ స్పందించారు. "అవి రాజకీయ సంబంధమైన వ్యాఖ్యలు. అవి జీవితంలో ఒక భాగం. ఈ వ్యవహారంలో రాజకీయాలకు ఏమాత్రం జోక్యం లేదని నా అభిప్రాయం. అందరికీ డొనాల్డ్ ట్రంప్, మస్క్ పట్ల గౌరవం ఉంది. మేం మా దేశానికి, మా నాయకులకు మద్దతు ఇస్తాం. వారికి మా కృతజ్ఞతలు" అని మాట్లాడారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో వారు ఐఎస్ఎస్ కు చేరుకున్న విషయం తెలిసిందే. ప్రణాళిక ప్రకారం ఐఎస్ఎస్‌లో ఉన్న వ్యోమగాములు సునీతా విలియమ్స్ , బచ్ విల్మోర్‌లు వారం రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమిని చేరుకుంది. సునీతా విలియమ్స్, విల్మోర్ అప్పటినుంచి ఐఎస్ఎస్‌లోనే ఉంటున్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి నాసా స్పేస్‌ఎక్స్‌తో కలిసి పనిచేస్తోంది. ఈ ఇద్దరు వ్యోమగాములను తీసుకురావాలంటే అంతకంటే ముందు కొందరిని ఐఎస్-ఎస్‌కు పంపించాల్సి ఉంటుంది. ఈ ప్రయోగం చేపట్టడానికి స్పేస్ ఎక్స్ సమయం కావాలనడంతో ఈ ఆలస్యం జరిగిందని గతంలో అధికారులు పేర్కొన్నారు. ఇక సునీత విలియమ్స్, విల్మోర్ కొన్నిరోజుల క్రితం స్పేస్ నుంచి మీడియాతో మాట్లాడారు. తమకోసం మార్చి 12న స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ-10 అంతరిక్షనౌక రానుందని, నౌకలో కొత్తగా ఐఎస్-ఎస్‌లోకి వచ్చే వ్యోమగాములు తమ బాధ్యతలు తీసుకోనున్నారని చెప్పారు. తర్వాత మార్చి 19న ఆ నౌకలోనే తిరిగి భూమి మీదకు తాము బయల్దేరనున్నామని తెలిపారు.

# అన్నదాత పథకం క్రింద రైతుకు 20 వేలు : అచ్చెన్నాయుడు



అమరావతి, (విశాఖ సమాచారమ్):- మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రకారం, ఎన్నికల ప్రచారంలో చెప్పిన ప్రకారం, అన్నదాత సుఖీభవ పథకం క్రింద, అర్హత ఉన్న ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం అని శాసన మండలిలో మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు ఇస్తాం అన్నారు ఆయన. కేంద్రం ఇచ్చే రూ. 6 వేలతో కలిపి ఈ నగదు జమ చేస్తాం అని తెలిపారు. ఏపీ వెబ్ ల్యాండ్ ప్రకారం 43 లక్షల మందికి పీఎం కిసాన్ వస్తోంది. వీరితో పాటు 9-10 లక్షల మంది రైతులకు మే నెలలో ఈ డబ్బు జమ చేస్తామన్నారు.

**అన్నదాత పథకం క్రింద రైతుకు తాము రైతులకు అన్ని విధాలుగా అండగా**

బడ్జెట్లో రూ.6300 కోట్లు కేటాయించాం అని ప్రకటించారు. అలాగే కౌలు రైతులకు ఎలా సాయం ఇవ్వాలో ఆలోచన చేస్తున్నాం అని పేర్కొన మంత్రి అచ్చెన్నాయుడు.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా వారికి అండగా ఉంటాం అని అన్నారు. రైతులను గత వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని%ా% కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. వైసీపీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. భూసార పరీక్షలు లేవు, వ్యవసాయ యంత్రాలు లేవు, పంటల బీమా చెల్లింపులు లేవని దుయ్యబట్టారు. తాము రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు.

**కమిటీతో విచారణ వేసి 45 రోజుల్లో నివేదిక**

మరో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్ర'లో భారీ అవినీతి జరిగిందని చెప్పారు. ఈ విషయాన్ని లోతుగా పరిశీలించడానికి ఒక ఇండిపెండెంట్ కమిటీతో విచారణ వేసి 45 రోజుల్లో నివేదిక సమర్పిస్తామని తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా మార్చి 18, 19, 20 తేదీల్లో శాసనసభ్యుల కోసం క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశంతో పాత సంప్రదాయాన్ని పునరుద్ధరించనున్నట్లు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు తెలిపారు.

# నూకాంబిక అమ్మవారి జాతరలో బాలల హక్కులకు ప్రాధాన్యత

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- ఉగాది నుండి నెలరోజులపాటు జరగనున్న అనకాపల్లి నూకాంబిక అమ్మవారి వార్షిక జాతరలో పాల్గొనున్న వేలాది మంది బాలల హక్కులకు ప్రాధాన్యత కల్పించాలని, వారికి కావలసిన సౌకర్యాలు దేవస్థానం అధికారులు, జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు.బుధవారం ఆలయ ప్రాంగణంలో వార్షిక ఉత్సవాలపై దేవస్థానం అధికారులు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు, సిబ్బందితో సీతారాం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.సుజాత, ఆలయ అధికారులు నుండి సమాచారం తెలుసుకున్నారు. గత ఏడాది ఉత్సవాల్లో ఎంతమంది బాలలు అమ్మవారిని దర్శించుకుని ఉంటారు, అధికారిక లెక్కలు ఏమైనా ఉన్నాయా, క్యూ లైన్లు లో తల్లిపాలు పెట్టే కేంద్రాలు గత ఏడాది ఎన్ని ఏర్పాటు చేసారు,ఈ ఏడాది ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు, వాటి సంఖ్యను పెంచే ఆలోచన ఏమైనా ఉందా, చంటి పిల్లలతో వచ్చే తల్లిదండ్రులకు, దివ్యాంగ బాలలకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారా, వారపు దినాల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు, పిల్లల వైద్య నిపుణులను అందుబాటులో ఉంచుతున్నారా వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే క్యూ లైన్లు లో ఉండే పిల్లలకు బిస్కెట్లు, వేడిపాలు పంపిణీకి చర్యలు చేపట్టాలని, అలాగే రద్దీలో తప్పిపోయిన పిల్లలను వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చేందుకు 1098 చైల్డ్ లైన్,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారుల సమన్వయానికి తీసుకోవలసిన చర్యలు గూర్చి, బాలల హక్కులకు, పరిరక్షణ కు సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలుపై ఆలయ ప్రాంగణంలో బ్యానర్లు ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు,ఆలయ ప్రాంగణంలో బాల కార్మికులు,బాల యాచకులు లేకుండా కార్మిక శాఖ అధికారుల సహాయ సహకారాలతో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నచర్యలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. నెల రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో చర్చించిన, ప్రతిపాదించిన వివిధ అంశాలు అమలుకు దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. బాలల హక్కుల ఉల్లంఘనలు లేకుండా మాసోత్సవాలు విజయవంతం చేయాలన్నారు. నూకాంబికా ఆలయం కార్యనిర్వహణాధికారి ఎస్. సుజాత మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించిన, ప్రతిపాదించిన 4 అంశాలను అమలు చేసి బాలల హక్కుల పరిరక్షణకు తమ వంతు తోడ్పాటును అందిస్తామని అన్నారు.ఈ సమీక్షసమావేశంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.అనంతలక్ష్మి, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.ప్రభావతి, కార్మిక శాఖ అధికారులు కె.వసంతరావు, కె.బాల కృష్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రమేష్, బాలల రక్షణాధికారి కె.ఎల్.మనోహర్ రావు, లీగల్ కం ప్రొబేషన్ అధికారి బి.రమాదేవి, సామాజిక కార్యకర్తలు కె.రమ్య, డి.లోవరాజు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకి పాల్పడ్డ అంగన్వాడి వర్కర్

- అంగన్వాడి ప్రాజెక్టు అధికారి మరియు సూపర్వైజర్ల స్పెండ్ చేయాలి
- సిఐటియు నాయకులు ఎర్ర దేవుడు డిమాండ్



కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- మండలం లోని పొతన వలస గ్రామం అంగన్వాడి టీచర్ రొంగలి నూకరత్నం ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడింది. అంగన్వాడీ ప్రాజెక్ట్ అధికారిని మంగతాయారు మరియు సూపర్వైజర్ రాములమ్మను వెంటనే సస్పెండ్ చేయాలి చేయాలని సిఐటి నాయకులు డిమాండ్ చేశారు. పొతన వలస అంగన్వాడీ టీచర్లను గత మూడు రోజులుగా అనగా శనివారం నాడు ఉదయం అంగన్వాడి సెంటర్ కి వెళ్లి రికార్డులు వెరిఫికేషన్ చేసి అంగన్వాడి సెంటర్ లోనే పిఓ తిట్టడం మొదలుపెట్టారు, అంతటితో ఆగకుండా అంగన్వాడి సెంటర్ రికార్డులను పిఓ తన వెంట తీసుకుని వెళ్లి మరలా ఫోన్ చేసి టీచర్ ను సోమవారం నాడు కే కోటపాడు ప్రాజెక్టు ఆఫీసుకు రమ్మని, సుమారు గంటల సేపు ఆమెని వ్యక్తిగతంగా దుర్భాష్లాడుతూ చెప్పుకోవడానికి వీలుకాని భాషలతో నానా వ్యక్తిగత దూషణకు దిగారు, అందువలన మనస్థాపానికి గురై చీమల మందు త్రాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంది అని,అంగన్వాడి టీచర్ నూకరత్నమునకు ఎటువంటి ప్రమాదం జరిగిన పీవో, సూపర్వైజర్ బాధ్యత వహించాలి వారు అన్నారు.నీవు ఉద్యోగానికి పనిచేయవు పాటు నీ జీతం ఆపేస్తాను ఎవరితో చెప్పుకుంటావు చెప్పుకో అని హెచ్చరించారు, గతంలో జోగన్న పాలెం టీచర్ ని కూడా ఈ విధంగా వ్యక్తిగత దూషణ లతో దాడికి దిగి ఆత్మహత్య చేసుకోవడానికి ఆ టీచర్ పూనుకున్నది, ఉద్యోగ పరంగా ఏమైనా తప్పులు చేస్తే సంజాయిషీ అడగాలి, లేక తగిన పనిష్మెంట్ ఇవ్వాలి, అంతేగాని వ్యక్తిగతంగా తిట్టే హక్కు ఎంత పెద్ద అధికారికైనా ఉండదు,చట్టంలో లేనిది, ఇటువంటి పరిణామాలు ఇకమీదట ఇటువంటి పరిణామాలు జరక్కుండా చూసుకోవాలని, సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాము అని, వ్యక్తిగత దాడిని ఖండిస్తున్నాము అని, అంగన్వాడీ టీచర్లను కే, కొ ట పాడు సిహెచ్ లో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు నాయకులు రొ%శి%గుల ముత్యాల నాయుడు, ఈర్లే నాయుడు బాబు, ఎర్ర దేవుడు, ప్రాజెక్ట్ నాయకులు జి కుమారి పి భవాని, ఎం లక్ష్మి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### విజయసాయి కుమార్తె కంపెనీ నుంచి ఆ ఖర్చంతా రాబట్టాలి

విజయసాయి కుమార్తె నేహా రెడ్డి వ్యాపార భాగస్వామిగా ఉన్న కంపెనీపైనా న్యాయస్థానం మండిపడింది. కంపెనీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులను న్యాయమూర్తి ఆదేశిం చారు . అలా చేస్తేనే క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వీలుంటుందని పేర్కొన్నారు. బీచ్‌లో గోడ తొలగించి ఆరు అడుగుల పునాదిని అలాగే వదిలేయడం సరికాదు. గోడ వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలి. గోడ కూల్చివేత ఖర్చు, పర్యావరణ నష్టం నేహా రెడ్డి కంపెనీ నుంచి రాబట్టాలి అని న్యాయమూర్తి ఆదేశించారు. భీమిలి వద్ద 4 రెస్టో బార్ల అక్రమ నిర్వహణపై దాఖలైన పిల్ పైనా హైకోర్టులో విచారణ జరిగింది. రెస్టో బార్లపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించింది. తదుపరి విచారణను న్యాయస్థానం మూడు వారాలకు వాయిదా వేసింది.

### భోగాపురం- విశాఖ మధ్య

సమయానికంటే ముందుగానే భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి కానున్న నేపథ్యంలో 15 ఫ్లయి ఓవర్లు, రోడ్ల విస్తరణ, కనెక్టింగ్ రోడ్లు సహా బీచ్ వెంబడి ఎలివేటెడ్ ఎక్స్ ప్రెస్ కారిడార్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. విశాఖకు అత్యావశ్యకమైన మెట్రో కు బడ్జెట్ లో నిధులు కేటాయించలేదన్నారు. మెట్రోతో పాటు రోడ్లు, ఫ్లయి ఓవర్ల వంటి ప్రతిపాదనలకు అవసరమైన భూసేకరణ, వాటిని ఎప్పుడు మొదలు పెట్టి, ఎప్పటికి పూర్తి చేస్తారు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని మున్సిపల్ మంత్రి పి.నారాయణను కోరారు. ఉత్తరాంధ్ర కు గ్రోత్ ఇంజన్ గా నిలిచే భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి విశాఖకు సమాంతర మౌలిక సౌకర్యాల కల్పన పనులు తక్షణమే ప్రారంభించకపోతే ట్రాఫిక్ సమస్యలు మరింత క్లిష్టంగా మారిపోతాయని తెలిపారు.

### ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్...**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 5వ తేదీ అనగా బుధవారం రాత్రి 9.30 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి 11.45కి విశాఖపట్టణం అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా నగరంలోని ఎన్టీఆర్ భవన్ కు చేరుకొని రాత్రికి అక్కడే బస చేస్తారు. 6వ తేదీ గురువారం ఉదయం 10.15 గంటలకు ఎన్టీఆర్ భవన్ వద్ద బయలుదేరి గీతం యూనివర్శిటీకి 10.30కి చేరుకుంటారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు అక్కడ జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారు. అనంతరం అక్కడ నుంచి నేరుగా విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకుంటారు. తర్వాత ఢిల్లీ వెళతారు.

**కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పర్యటన ఇలా...**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం రాత్రి 8.30 గంటలకు వాయు మార్గం ద్వారా విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకుంటారు. రాత్రికి స్థానిక నోవోటెల్ హోటళ్లో బస చేస్తారు. గురువారం ఉదయం గీతం యూనివర్శిటీలో జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత బడ్జెట్ అంశాలపై నోవాటెల్ హోటళ్లో మధ్యాహ్నం నిర్వహించే సదస్సులో కీలకమైన అధికారులు, పారిశ్రామిక వేత్తలు, నిపుణులతో భేటీ అవుతారు. బడ్జెట్ కు సంబంధించిన వివిధ అంశాలపై చర్చిస్తారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జరిగే కాన్ఫరెన్స్ పాల్గొంటారు.

### సీఎంను కలిసిన ఎమ్మెల్సీ శ్రీనివాసులు

గౌరవాధ్యక్షులు ఎస్.సదాశివరావు, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, గుంటూరు జిల్లా పీఆర్టీయు అధ్యక్షులు జీవీఎస్ రామకృష్ణ, రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాశీ విశ్వేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

### కేంద్రంపై దక్షిణాది కన్నెర్ర!

డీలిమిటేషన్‌పై తమిళనాడు సచివాలయంలో డీఎంకే నేతృత్వంలో ఈ సమావేశం నిర్వహించారు. డీలిమిటేషన్ ప్రక్రియకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ దేశ సంక్షేమం కోసం గత 50 ఏళ్లలో కుటుంబ నియంత్రణ పక్కాగా అమలు చేసిన తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలకు ఇది శిక్షగా మారకూడదని స్టాలిన్ అన్నారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా 2026 తర్వాత డీలిమిటేషన్ ప్రక్రియ జరగాలని, అది రాబోయే 30 ఏళ్ల వరకు ఉండాలని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి పంపుతామని అలాగే ఈ అంశంపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో ఓ సంయుక్త కమిటీని ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని స్టాలిన్ తెలిపారు.

**64 పార్టీలకు ఆహ్వానం...**

అధికార డీఎంకే నేతృత్వంలో జరిగిన ఈ ఆల్ పార్టీ మీటింగ్‌కు మొత్తం 64 పార్టీలకు ఆహ్వానం పంపించారు. అందులో 56 పార్టీలు (సంస్థలు సహా) పాల్గొన్నాయి. బీజేపీ, తమిళ మానిల కాంగ్రెస్, పుధియ తమిళగం, పుధియ నీది కట్చి, నామ్ తమిళర్ కట్చి అఖిలపక్ష సమావేశంలో పాల్గొనలేదు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముఖం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తరసన్, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే సెల్వపెరుంతగై, అన్నాడీఎంకే ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. జయకుమార్, ఎంఎన్ ఎం అధ్యక్షుడు కమల్ హాసన్, వీసీకే అధ్యక్షుడు తిరుమవల్వన్ తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

**ఇతర రాష్ట్రాల్లో సీఎం పర్యటించాలి..**

డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రయత్నాలను సమన్వయం చేయడానికి ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యక్తిగతంగా ఇతర రాష్ట్రాలను సందర్శించాలని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ కోరారు. దక్షిణాది రాష్ట్రాలకు కమిటీ ఏర్పాటు నిర్ణయాన్ని వీసీకే అధినేత తిరుమావళవన్ స్వాగతించారు. మనితానేయ మక్కల్ కట్చి చీఫ్ ఎంహెచ్ జవహిరుల్లా మాట్లాడుతూ.. మన రాష్ట్రం నుంచి ఎంపీల సంఖ్య తగ్గడం లేదని కాదు, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీల సంఖ్య పెరిగితే ఇబ్బందిగా మారుతుందని అన్నారు.

**తెలంగాణలోనూ వ్యతిరేకత..**

డీలిమిటేషన్‌పై తెలంగాణలోనూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. కేంద్రం జనాభా ప్రాతిపదికన లోక్‌సభ సీట్లు పెంచే కుట్ర చేస్తోందని, దీంతో ఉత్తరాది రాష్ట్రాలు భారీగా ప్రయోజనం పొందనున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది ఓట్లతో పని లేకుండా గెలవాలని బీజేపీ ఎత్తుగడ వేస్తోందని ఆరోపించారు. జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఇది శిక్ష అని మండిపడ్డారు. ఈ అంశంపై ఇటీవల స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు.

### ఆత్మస్తుతి.. పరనిందలా బడ్జెట్ ప్రసంగం

ఇవ్వాలని అన్నారు. కానీ, ఇప్పటి వరకు నిరుద్యోగ భృతి కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు. ఉన్న ఉద్యోగాలను కూడా తీసేస్తున్నారనేది సత్యమని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే 1.30లక్షల ఉగ్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. 2.66 లక్షల మంది వాలంటీర్లను నియమించామని తెలిపారు. ఏపీ సి ఓ ఎస్ ద్వారా 96 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని అన్నారు. ఆర్టీసీ విలీనం ద్వారా 58 వేల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేశామని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో మొత్తం 6.31 లక్షల ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు కల్పించామని వైఎస్ జగన్ అన్నారు.

# రాజాంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



బుచ్చయ్యపేట,(విశాఖ సమాచారమ్):- మండలంలోని రాజాం గ్రామం లో రామాలయం వద్ద బుధవారం జిల్లా అందత్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్యంతో గ్రామ సర్పంచ్ మరిసా నాని ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిభిరం నిర్వహించారు. ఈ శిబిరం లో 136 మంది కంటి రోగులకు పరీక్షలు చేసి ,36 మందికి కంటి ఆపరేషన్ లకు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. అలాగే కంటి నరాలు చికిత్స కోసం 3, కంటి పై పొర చికిత్స కోసం 4, కంటి నీటి కానుల చికిత్స కోసం 1, కంటి రెప్పల చికిత్స కోసం 1, చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా మా వద్ద ఉన్న స్పెషల్లిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి మా వద్దకు సిపారస్సు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరిసా నాని, శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ జాన్, శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం.అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ గీత, సాయి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులను కలిసిన గిడ్డి ఈశ్వరి



జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- అమరావతిలోని రాష్ట్ర హెూం మంత్రి వంగల పూడి అనిత ను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని పాడేరు నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు.పాడేరు నియోజకవర్గంలోని ఉన్న పలు ప్రధాన సమస్యలను తీసుకెళ్లే రు. అలాగే నియోజకవర్గంలోని జరుగుతున్న పలు సంక్షేమ పథకాలపై చర్చించినట్లు తెలిపారు.

అలాగే పాడేరు నియోజకవర్గం లోని తాజా రాజకీయ పరిస్థితులను పార్టీ పరిస్థితులను వివరించడం జరిగిందని పార్టీ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి తెలిపారు. సానుకూలంగా మంత్రులు వంగల పూడి అనిత . గుమ్మడి సంధ్యారాణి స్పందించి నియోజవర్గంలోని ఏమైనా ప్రధాన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేద్దామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

# తీవ్ర గాయాలైన వ్యక్తిని కేజీ హెచ్‌కు తరలింపు



జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- జి మాడుగుల మండలం కె కోడా పల్లి పంచాయతీ గన్నేరు పుట్టు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. జిమాడుగుల మండలం గెమ్మిలి పంచాయితీ గొడుగురాయి గ్రామానికి చెందిన వంజరి భాస్కరరావు మంగళవారం రాత్రిపాడేరు నుంచి జి మాడుగుల వైపు వస్తుండగా గన్నేరు పుట్టు గ్రామ సమీపంలో బైకు అదుపుతప్పి హైవే రహదారి నిర్మాణం పనులు చేయబడుతున్న దిగువ రోడ్లో బోల్తా పడింది. ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానికులు ప్రమాద స్థలానికి వెళ్లి యువకుడు తీవ్రంగా గాయపడటంతో స్థానికులు గుర్తించి 108 వాహనానికి సమాచారం అందించడంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి బాగోక పోవడంతో మెరుగైన వైద్య సేవ కోసం విశాఖపట్నం కేజీహెచ్ తరలించారు.ప్రస్తుతము గాయపడిన యువకుడు విశాఖ కేజీ చలో వైద్య సేవలు పొందుతున్నాడు.

# కలెక్టర్‌ను కలిసిన డీఆర్డీఏ పీడీ సుధారాణి



పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):- పార్వతీపురం మన్యం జిల్లా డిఆర్డిఏ పిడిగా బాధ్యతలు స్వీకరించిన సుధారాణి బుధవారం కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. జిల్లా పరిధిలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వెయ్యాలన్నారు. జిల్లాలో గ్రామీణ అభివృద్ధికి కృషిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.

# పేదల ఇంటిస్థలాల క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలి

- ప్రజల నుండి పిర్యాదులు రాకుండా రెవిన్యూ సేవలు అందించాలి
- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో): ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న ఇంటిస్థలాల క్రమబద్ధీకరణ పథకాన్ని అర్హులైన వారందరికీ అమలు చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు.బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో తహశీల్దార్లు, మండల కేంద్ర డిప్యూటీ తహశీల్దార్లతో పి.జి.ఆర్.ఎస్., రీసర్వే, అర్జీల పరిష్కారం, గ్రామసభలు, వెబ్ ల్యాండు, ఇళ్ల స్థలాల రీ-వెరిఫికేషను, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, రికార్డు రూంల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎమ్.జాహ్నవి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల వారీగా తహశీల్దార్లు, మండల కేంద్ర డిప్యూటీ తహశీల్దార్లను వారు నిర్వహిస్తున్న విధులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ కార్యాలయంనకు వచ్చే ధరఖాస్తులు, అర్జీలు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అధికారులు ప్రజల నుండి పిర్యాదులు రాకుండా పనిచేయాలని,మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, మండల కార్యాలయాల నిర్వహణలో డిప్యూటీ తహశీల్దారులది కీలకభాద్యతఅని, వారు బాధ్యతగా విధులు నిర్వహించాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో పేదలు నిర్మించుకున్న స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం తీసుకువచ్చిన పథకం గూర్చి ప్రజలకు తెలియజేయాలని, విస్త్రత ప్రచారం కల్పించాలని, అర్హులైన వారందరూ ఈ పథకానికి ధరఖాస్తుచేసుకొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో తేది. 15.10.2019 నాటికి ఇళ్లు కట్టుకొని, ప్రస్తుతం నివాసముంటూ, ఇంటికి సంబంధించిన అధార పత్రాలు కలిగి, ఎక్కడా ఇళ్లు లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. 150గజాల లోపు స్థలంలో ఇళ్లు కట్టుకున్న పేదవారికి ఉచితంగా గాను, అంతకంటే ఎక్కువ స్థలం కలిగిన వారికి ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రుసుము వసూలు చేసి క్రమబద్ధీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను నిబంధనల మేరకు అర్హులైన లబ్దిదారులకు మాత్రమే అందించాలని, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలనుండి ఐ.వి.ఆర్.ఎస్. ద్వారా ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నదని, దానిద్వారా పిర్యాదులు వస్తే విచారణ అనంతరం సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి మాట్లాడుతూ రీ-సర్వే, గ్రామసభలలో వచ్చిన అర్జీలనన్నింటిని రెండు రోజులలో పరిష్కారం చేయాలని తెలిపారు. వెబ్ లాండులో మార్పులు కోసం వచ్చే ప్రతిపాదనలు సర్వేనంబరు, సబ్ డివిజను పూర్తి వివరాలతో పంపించాలన్నారు. వివాదాస్పద భూములు వివరాలు నమోదుచేయునపుడు మొత్తం సర్వేనంబరు కాకుండా సంబంధిత భాగం వివరాలు మాత్రమే నమోదుచేయాలన్నారు. ఇండ్ల స్థలాల రీ-వెరిఫికేషను, షెడ్యూలు కులాలవారికి పరిహారం చెల్లింపు, కోర్టు కేసులకు సంబందించి కౌంటర్లు దాఖలు చేయడం సంబంధిత పనులు వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. వ్యవసాయేతర భూవినియోగం గుర్తించి నాలా పన్నులు వసూలుచేయాలని తెలిపారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి చౌకధరలదుకాణాలు, గొడౌన్లు, బియ్యం మిల్లులను తనిఖీచేసి నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదుచేయాలని తెలిపారు. పత్రికలలో వచ్చిన వ్యతిరేకవార్తలపై వెంటనే చర్యలు తీసుకొని, నివేదికలను అందజేయాలని జాయింటు కలెక్టరు తెలిపారు. రికార్డురూం లను సక్రమంగా నిర్వహించాలని, భద్రతకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో పేదలు నిర్మించుకున్న స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి పూర్తి వివరాలకు, సందేహాల నివృత్తికై వారి మండల తహశీల్దారు కార్యాలయంలో ప్రజలు సంప్రదించాలని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కె.కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస. సుబ్బలక్ష్మి, బి.జె.ఆర్.యు.ఎస్.ఎస్. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.రమామణి, రెవిన్యూ డివిజనల్ అధికారులు వి.వి.రమణ, షేక్ ఆయిషా, కలెక్టరుకార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, సెక్షను సూపరింటెండెంట్ లు, సర్వేశాఖ సహాయ సంచాలకులు గోపాలరాజ, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

# బడ్జెట్లో 10 శాతం నిధులు వ్యవసాయానికి కేటాయించాలి

- రైతు పంటలకు మద్దతు ధర అమలు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు
- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అనకాపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన




అనకాపల్లి,(విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- అనకాపల్లి జిల్లా రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అనకాపల్లి పట్టణంలోని నాలుగు రోడ్ల జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం సుప్రీంకోర్టు సుమోటుగా తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి రైతు సంఘాలతో చర్చ జరిపి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే స్వామినాథన్ కమిషన్ సిఫార్సు అమల మేరకు సి2 ప్లస్ 50 మద్దతు ధర అమలు చేయాలని బడ్జెట్లో 10 శాతం నిధులు వ్యవసాయ రంగానికి కేటాయించాలని విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించిన కేంద్ర ప్రభుత్వం రెండుసార్లు, చర్చిలు జరిపి సరైన నిర్ణయం తీసుకోక పోవడంతో దేశీవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు అన్ని రాష్ట్రాల్లో ప్రతి జిల్లాలో కేంద్రాల్లో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిన భాగంలో ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు రైతు సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సి2 ప్లస్ 50 మద్దతు ధర ఇచ్చేవరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాల్ని చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 10వ తేదీన నిరసన కార్యక్రమం చేపడతామని వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపించాలని లేనిపక్షంలో రైతు సంఘాలు ఆధ్వర్యంలో మరల దేశ రాజధాను వద్ద దీక్ష కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి గండినాయన బాబు, నరాల శెట్టిసత్యనారాయణ, విత్తనాల పోతురాజ, ముడుసు నిలువు, రైతు సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనవసర చెట్లు కొమ్మల తొలగింపు

- 2 నెలలు గా నిలిచిపోయిన విశాఖపట్నం టూ పెద్దమదిన బస్సు రాకపోకలు..!! - ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజానీకం.. - యధావిధిగా బస్సు రాకపోకలు కొనసాగించాలి - ఆర్టీసీ అధికారులు కి సర్పంచ్ గోపిశెట్టి శ్రీను విజ్ఞప్తి...



బుచ్చయ్యపేట, మార్చి 5 (విశాఖ సమాచారమ్):- విశాఖపట్నం టూ పెద్దమదిన బస్ సుమారు రెండు నెలలు నుండి బుచ్చయ్యపేట వయా కేపీ అగ్రహారం, కొండపాలెం, కృష్ణానగర్ పెద్దమదిన మీదగా రావటం లేదు. విశాఖపట్నం ఆర్టీసీ ఆర్ఎమ్ ని జిల్లా జడ్పీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు దొండా రాంబాబు ఈ బస్సు రాకపోకలు నిలిచి పోవడం పై ఆర్ఎమ్ అడగ్గా ఈ రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్టులు తగిలి బస్సు అద్దాలు పోతున్నాయని అందుకే బస్సు రాలేదు అని చెట్లు కొమ్మలు తొలగిస్తే బస్సు వస్తుందని వివరణ ఇచ్చారన్నారు. బస్సు రాకపోకలు కు అనువుగా కేపీ అగ్రహారం గ్రామ సర్పంచ్ అచ్చం నాయుడు శ్రీను దగ్గర ఉండి చెట్టు కొమ్మలు తొలగించారు. బస్సు రాకపోకలు నిలిచిపోవడం తో గత రెండు నెలలుగా మండలంలో పలు మారుమూల గ్రామాల వ్యాపారస్తులు, విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామీణ ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారని వారి బాధను అర్థం చేసుకొని స్వచ్ఛందంగా గ్రామస్తులు సహకార%శీ% తో చెట్లు కొమ్మలు తొలగించామని ఇప్పుడు యధావిధిగా బస్సు రాకపోకలు కొనసాగించాలని విశాఖపట్నం ఆర్టీసీ ఆర్ఎమ్ ని సర్పంచ్ శ్రీను విజ్ఞప్తి చేశారు. బస్సు రావడానికి అందరు మంచి కోసం చెట్లు కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపట్టిన సర్పంచ్ శ్రీను ను పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# చిన్న జీయర్ స్వామికి ఘన స్వాగతం



పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):- పార్వతీపురం జిల్లాలో ఉన్న బెలగాం శ్రీ వెంకటేశ్వర స్వామి అలయాన్ని శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి. దర్శించుకున్నారు. అయనకు పట్టణ ప్రజలు ఘన స్వాగతం పలికారు. పార్వతీపురంలో శ్రీరామ పాదుక పట్టాభిషేక ఆరాధన కార్యక్రమానికి బుధవారం విచ్చేసారు. ఆయనకు పార్వతీపురం పట్టణ ప్రజలు దేవాదాయ శాఖ అధికారులు, కార్యనిర్వాహక అధికారి వివి సూర్యనారాయణ తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈరోజు సాయంకాలం శ్రీ రామ పాదుక పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించబడునని తెలియజేశారు.

# 10 విద్యార్థులకు సదుపాయాలు కల్పించండి

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17 నుండి జరగనున్న పదోతరగతి వార్షిక పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల హక్కులతో ముడిపడి ఉన్న సంక్షేమానికి జిల్లా అధికారులు ప్రాధాన్యత నివ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో ఈ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు చేస్తున్న ఏర్పాట్లు గూర్చి తెలుసుకునేందుకు జిల్లా విద్యాశాఖ, సర్వ శిక్షా అభియాన్ అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం బుధవారం స్థానిక జివిఎంసి బాలికల హైస్కూల్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారులు, కెజిబివి. పాఠశాలల ఎస్.ఓలు, మోడల్ స్కూళ్ల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం పలు అంశాలపై సమాచారాన్ని సేకరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరంలో ఏర్పాటుచెసిన పరీక్షా కేంద్రాలు, హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య వివరాలు అధికారులను అడిగితెలుసుకున్నారు. బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా త్రాగు నీటి సదుపాయం, చక్కని గాలి, వెలుతురు, పరిశ్రభవంతమైన మరుగు దొడ్లు, ఫ్యాన్లు, సరిపడినన్ని బెంచ్లు, కుర్చీలు ఏర్పాటు చేసేలా సంబందిత పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు, పరీక్షలు జరగనున్న కేంద్రాల పరిధిలో విద్యుత్ సమస్యలు లేకుండా, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు, మారుమూల ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థులకు రవాణా ఇబ్బందులు లేకుండా సరిపడా బస్ లు ఏర్పాటు,టౌన్ లో వివిధ రద్దీ కూడళ్లలో ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా పోలీసు శాఖ చర్యలు, పరీక్ష కేంద్రాల్లో ప్రాథమిక వైద్యం నకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు, విద్యార్థులు గతంలో ఇబ్బందులు ఎదుర్కొన్న సమస్యాత్మక పరీక్ష కేంద్రాలు వాటిపై ఎటువంటి చర్యలు తదితర అంశాలపై వివరాలను అదికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమంలో భాగంగా ఈ వార్షిక పరీక్షల్లో వసతులు లేమి, ట్రాఫిక్ నిబంధనల ఇక్కట్లు, అనారోగ్య సమస్యలు, రోడ్ రవాణా ఇబ్బందులతో ఏ ఒక్క విద్యార్థి పరీక్షలను కోల్పోకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఇప్పటికే తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారధ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఎస్పీలకు, జిల్లా విద్యాశాఖాధికారులను జాగృతపరుస్తూ వివిధ ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు.జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పి.అప్పారావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నుండి 20774 మంది విద్యార్థిని,విద్యార్థులు 107 పరీక్ష కేంద్రాల నుండి హాజరవుతున్నారని, వీరిలో కెజిబీవీలు, మోడల్ స్కూళ్లు ఉన్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనలు, ఆదేశాలు అమలులో భాగంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సౌకర్యవంతమైన ఏర్పాట్లు జరిగేలా ప్రణాళికాయుత చర్యలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతం చేస్తామన్న భరోసానిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రమేష్, బాలల రక్షణ అధికారి కె.ఎల్.మనోహర్, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.ప్రభావతి, జి.సి.డి.ఓ ఎస్.పద్మ, సి.ఎం.ఒ బి.శకుంతల తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

గురువారం 6-3-2025

## డిజిటల్ బంధిఖానా..!

ఇటీవలి కాలంలో కౌమార దశలో పిల్లల ఆత్మహత్యలు పెరిగిపోతుండటం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. 8, 9వ తరగతుల వరకు చదువే లోకంగా ఉన్న పిల్లలు.. టెన్త్, ఇంటర్‌లలో చేరిన తర్వాత ఈ స్వీయ హన నానికి పాల్పడుతుండటాన్ని తేలికగా తీసుకోరాదు. సెలవులు, వారాంతాల్లో సోషల్ మీడియాలో గంటల తరబడి రీల్స్ చూస్తూ గడిపిన నవ యువత మళ్లీ స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదని వారి మనస్తత్వాన్ని లోతుగా పరిశీలించినవారి మాట. చదువుల ఒత్తిడి కొత్తదేమీ కాకున్నా... 'రీల్స్' భూతం వారి మెదడుపై దుష్ప్రభావాలను చూపుతున్నట్టు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇంటి వద్ద రోజూ పదిగంటలకు పైగా స్క్రీన్ చూడటానికి బానిసలైన తర్వాత నియంత్రిత వ్యవస్థలో కళాశాల, పాఠశాల వాతావరణాలకు సర్దుకోలేక చిన్న మనసులు తీవ్ర క్షోభకు గురవుతున్నాయి. ఈ వయసు వారి మెదడు సహజంగా భావోద్వేగాలను నియంత్రించుకోగల శక్తి కలిగి ఉన్నా... స్మార్ట్‌ఫోన్ అధిక వాడకం ఈ సంతులనాన్ని దెబ్బ తీస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. విద్యార్థులు సెలవు రోజుల్లో రోజుకు పది గంటల కంటే ఎక్కువ సమయం స్మార్ట్ ఫోన్‌లను వాడుతున్నట్లు అంచనా. సామాజిక మాధ్యమాలను వాడినంత సేపూ మెదడులో ఆనందం కలిగించే డోపమైన్ (హ్యాపీ హార్మోన్) అధికంగా ఉత్పత్తి అవుతుంది. ఇది కాస్తా కంపల్సివ్ బిహేవియర్ (వద్దని అనుకున్నా కొన్ని పనులు పదే పదే చేయాలనుకోవడం)కు దారి తీస్తుంది. విద్యార్థులు సెలవులు ముగించుకుని కాలేజీలు, పాఠశాలల్లో అడుగుపెట్టగానే మారిన వాతావరణం కారణంగా అసహనం పెరిగిపోతుంది. చిన్న చిన్న విషయాలకే ఆగ్రహం, అకారణ దిగులు ఆవహిస్తాయి. ఈ స్థితిలో ఆత్మహత్య వైపు వారి ఆలోచన మళ్లుతుంది. తల్లితండ్రులు, చదువు చెప్పేవారు, విధాన రూపకర్తలు సమన్వయంతో పనిచేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం సాధించడం కష్టమేమీ కాదు. డిజిటల్ టెక్నాలజీ వాడకానికి సంబంధించి విద్యార్థులకు కొన్ని హద్దులు నిర్ధారించాలి. ఒక క్రమ పద్ధతిలో వారి స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, ట్యాబ్‌లెట్‌ల వాడకాన్ని తగ్గించేలా ప్రోత్సహించాలి. అర్థవంతమైన కంటెంట్‌ను పరిచయం చేయాలి. సెలవుల తర్వాత స్కూళ్లు, కాలేజీలు తెరిచిన వెంటనే సీరియస్‌గా పాఠాల జోలికి పోకుండా మొదటి రెండు రోజులు ఒత్తిడి లేని వాతావరణాన్ని సృష్టించాలి. పిల్లలు ఒక రోజు ఆగి కాలేజీకి వెళ్తామంటే వారిని నిందించడం, బెదిరించడం చేయకుండా తల్లిదండ్రులు తమ కాఠిన్యాన్ని తగ్గించుకోవాలి. పాఠశాలల్లో పరిమిత స్థాయిలో డిజిటల్ టెక్నాలజీలను వాడేలా చేయడం ద్వారా వారు సామాజిక మాధ్యమాల వల నుంచి నెమ్మదిగా బయటపడే అవకాశం ఏర్పడుతుంది. విద్యా సంస్థల్లో కౌన్సెలింగ్ ఏర్పాట్లు ఉండాలి. ఆరోగ్యకరమైన హద్దులను నిర్ణయించడం, విద్యాపరంగా, సామాజికంగా అనుకూల వాతావరణాన్ని సృష్టించడం వంటి చర్యల ద్వారా కౌమార వయస్కులు... డిజిటల్ - వాస్తవ ప్రపంచాల మధ్య తేడా తెలుసుకుని సమతుల్యతను సాధించడానికి వీలు కలుగుతుంది. ఇది కేవలం తల్లితండ్రులు, విద్యావేత్తల బాధ్యతే కాదు.. సమాజం మొత్తానిది. అప్పుడు మాత్రమే యువత భావోద్వేగ సంక్షోభాన్ని నివారించగలం. యువతకు అందమైన భవిష్యత్తును కల్పించగలం.

పంచాంగం

గురువారం 6-3-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, శిశిరుతువు
ఫాల్గుణ మాసం


తిథి : శు. సప్తమి ప. 10.51
నక్షత్రం : రోహిణి రా. 12.06
వర్జ్యం : సా. 4.26 ల 5.58

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫొటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
vspnews4@gmail.com
వాట్సాప్ నంబర్ : 9100986585.

# అతిపెద్ద ఖండం.. వైవిధ్యాలకు నిలయం



ప్రపంచంలో మొత్తం ఏడు ఖండాలు ఉన్నాయి. అవి.. ఆసియా, అఫ్రికా, ఐరోపా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, అస్ట్రేలియా, అంటార్కిటికా. అనేక వైవిధ్యాలకు నెలవైన ఆసియా ఖండం విస్తీర్ణంలో ప్రపంచంలోనే పెద్దది. జనాభా పరంగానూ అన్నింటికంటే ముందుంది. విశాలమైన పర్వత శ్రేణులు, మైదానాలు, పీఠభూములు, ఎడారులు ఈ ఖండంలో ఉన్నాయి. ఆయా అంశాలతో పాటు శీతోష్ణస్థితి, ఖనిజాలు, నదులు, వ్యవసాయం తదితరాలపై పోటీపరీక్షార్థులు దృష్టిసారించాలి.

**ఆసియా ఖండం.. ఉనికి**

ప్రపంచంలో విస్తీర్ణపరంగా అతిపెద్ద ఖండం ఆసియా. ఇది ప్రపంచ భౌగోళిక విస్తీర్ణంలో 30% విస్తరించి ఉంది. ఈ ఖండం 10% నుంచి 80% ఉత్తర అక్షాంశాలు, 28% తూర్పు రేఖాంశం నుంచి 170% పశ్చిమ రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది. అత్యుష్ణ మండలం నుంచి అతిశీతల మండలం వరకు ఆసియా ఖండం వ్యాపించి ఉంది. 90% తూర్పు రేఖాంశం ఈ ఖండం మధ్యగా వెళుతుంది.

**హద్దులు**

తూర్పున - పసిఫిక్ మహాసముద్రం, పడమరన - యూరల్ పర్వతాలు, కాస్పియన్ సముద్రం, ఉత్తరాన - ఆర్కిటిక్ మహాసముద్రం, దక్షిణాన - హిందూ మహాసముద్రం ఆసియా ఖండానికి హద్దులుగా ఉన్నాయి. ఈ ఖండంలో అతిపెద్ద దేశం రష్యా, అతిచిన్న దేశం మాల్దీవులు.

ఆసియా, ఐరోపా ఖండాలను యూరల్ పర్వతాలు వేరుచేస్తున్నాయి. అలాగే పసిఫిక్ మహాసముద్రం ఆసియా ఖండం నుంచి అమెరికా ఖండాలను వేరుచేస్తుంది.

ఎర్ర సముద్రం, హిందూ మహాసముద్రం: ఆసియా నుంచి ఆఫ్రికాను వేరుచేస్తున్నాయి.

**భౌతిక స్వరూపం**

ఆసియా ఖండం భూవిస్తీర్ణంలో 32% మైదానాలు ఉన్నాయి. ఈ ఖండానికి ఉత్తరాన ఉన్న రష్యాలో సైబీరియా మైదానం యూరల్ పర్వతాల నుంచి పసిఫిక్ మహాసముద్రం వరకు విస్తరించి ఉంది. భారతదేశంలోని గంగా సింధూ మైదానం ప్రపంచంలోని అతి విశాలమైన ఒండ్రు మైదానాల్లో ప్రధానమైంది. మయన్మార్‌లో ఐరావతి మైదానం, ఇరాక్‌లో యూఫ్రటిస్ మైదానాలు ఉన్నాయి. ఆసియా ఖండం భూవిస్తీర్ణంలో 20% పర్వతాలు ఉన్నాయి. భారతదేశంలో హిమాలయ పర్వతాలు, అఫ్ఘనిస్థాన్‌లో హిందూకుష్ పర్వతాలు, చైనాలో టియాన్ షాన్ పర్వతాలు ఉన్నాయి. ప్రపంచంలో అతి ఎత్తైన పర్వత శిఖరాలు ఎవరెస్ట్ శిఖరం (8848 మీ.), కాంచనగంగ (8598 మీ.), గాడ్విన్ ఆస్టిన్ (8611 మీ.) ఆసియా ఖండంలోని హిమాలయాల్లో ఉన్నాయి. ఆసియాలో ఇరాన్, పామీర్, టిబెట్ పీఠభూములు ఉన్నాయి. టర్కీలోని అనటోలియా పీఠభూమి, మంగోలియాలోని కాబ్టో పీఠభూమి, చైనాలోని షాన్, టియాన్ షాన్ పీఠభూములు ఈ ఖండంలోనే ఉన్నాయి. భారతదేశంలో దక్కన్ పీఠభూమి ఉంది. ఆసియాలో ఎత్తైన పీఠభూమి టిబెట్ పీఠభూమి. ఇది హిమాలయాలు, కున్‌లున్ పర్వతాల మధ్య ఉంది.

**ఎడారులు..**

భూమి ఉపరితలంపై నీరు లభించని కారణంగా వ్యవసాయం లేని, మానవ స్థిర నివాసాలు ఏర్పడని విశాల ప్రాంతాలను ఎడారులు అంటారు. ఆసియాలో థార్ ఎడారి - భారతదేశం, అరేబియన్ ఎడారులు - ఇరాక్, ఇరాన్, సిరియా ఎడారులు - ఉష్ణ ఎడారులు ఉన్నాయి. హిందూ, పసిఫిక్ మహాసముద్రాల్లో అనేక ద్వీపతోరణాలు, ప్రవాళ ద్వీపాలు ఉన్నాయి. ఇండోనేసియా ప్రపంచంలోనే అతిపెద్ద దీవుల సముదాయం. ఇందులో 13,500 దీవులు ఉన్నాయి. హొన్షు, హక్కైడో, షికోకు, క్యూషు అనే నాలుగు ద్వీపాల సముదాయంగా జపాన్ ఉంది. జపాన్ ద్వీపాల్లో అతిపెద్దది హొన్షు. ఇందులోనే టోక్యో నగరం ఉంది. హిరోషిమా, ఒసాకా పట్టణాలు షికోకు ద్వీపంలో ఉన్నాయి. బోర్నియా దీవికి ఉత్తరాన ఫిలిప్పీన్స్ దీవులు ఉన్నాయి. ఈ దీవుల్లో మనీలా పట్టణం ఉంది. బంగాళాఖాతంలో అండమాన్ నికోబార్ దీవులు ఉన్నాయి అండమాన్ దీవులకు, మలయా ద్వీపకల్పానికి మధ్య అండమాన్ సముద్రం ఉంది.

**శీతోష్ణస్థితి**

ఆసియా ఖండం ఉత్తర ధృవ ప్రాంతం నుంచి భూమధ్య రేఖ వరకు 1,71,89,432 కిలోమీటర్లు విస్తరించి ఉంది. ఈ కారణంగా ఈ ఖండంలో వివిధ రకాల శీతోష్ణస్థితులు ఉన్నాయి. ఆసియా ఖండం అంతర్భాగాలు సముద్రానికి దూరంగా ఉండటం వల్ల ఖండాంతర్గత శీతోష్ణస్థితిని కలిగి ఉంది. వేసవిలో ఖండ మధ్యభాగంలో ఉష్ణోగ్రతలు 30% ఉంటాయి. ఇరాన్‌లోని అహ్వాజ్ విమానాశ్రయం వద్ద ఉష్ణోగ్రత 2017 జూన్‌లో 54% గా నమోద్కైంది. ఇది ఈ ఖండంలో అత్యధిక ఉష్ణోగ్రత. వేసవికాలంలో హిందూ మహాసముద్రం నుంచి వీచే ఆగ్నేయ వ్యాపార పవనాలు భూమధ్యరేఖను దాటి నైరుతి పవనాలుగా ఈ ఖండంలోకి ప్రవేశిస్తాయి. దీంతో ఇక్కడ 200 సెం.మీ. వర్షపాతం నమోదవుతుంది. చలికాలంలో వీచే ఈశాన్య రుతుపవనాల వల్ల తూర్పు ఇండియా దీవుల్లో సుమారు 150 సెం.మీ. వర్షపాతం ఉంటుంది. ఆసియాలో సంవహన వర్షపాతం ఎక్కువ.

**వ్యవసాయం**

ఆసియా ఖండంలో సుమారు 70% జనాభాకు వ్యవసాయమే జీవనాధారం. విస్తాపన, సాంద్ర, విస్తృత వ్యవసాయాలు ముఖ్యమైన పద్ధతులు. ఆటవిక జాతి ప్రజలు చెట్లను నరికి, నేలను చదును చేసి సాగుచేసే విస్తాపన (పోడు) వ్యవసాయం చేస్తున్నారు. అలాగే కొందరు నేటికీ పొలాన్ని దున్నేందుకు పశువులను ఉపయోగిస్తున్నారు. దీన్ని సాంద్ర వ్యవసాయం అంటారు. ఈ రకమైన సాగుకోసం ఎక్కువ మంది పనివారు అవసరం. ఆసియాలో ఎక్కువగా ఈ విధమైన వ్యవసాయం అమల్లో ఉంది.

మధ్య ఆసియాలోని కొన్ని దేశాల్లో విస్తృత వ్యవసాయం అమల్లో ఉంది. దీనిలో వ్యవసాయ క్షేత్రాలు, పెద్దవిగా, విశాలంగా ఉంటాయి. వ్యవసాయ పనులన్నీ యంత్ర సహాయంతో జరుగుతాయి. ఆగ్నేయాసియా దేశాల్లో వరి ప్రధాన పంట. చైనా, ఉత్తర భారతదేశంలో గోధుమ ఎక్కువగా పండిస్తారు. జనుము, పత్తి, పొగాకు, రబ్బరు, చెరకు, తేయాకు ప్రధాన వాణిజ్య పంటలు

**నదులు**

హెయాంగ్ హెూ నది టిబెట్ పీఠభూమిలో పుట్టి పోహయ్ సింధూ శాఖ గుండా పసిఫిక్‌లో కలుస్తుంది. ఇది వరదల వల్ల తన ప్రవాహాన్ని మార్చుకుంటూ ప్రవహించడం వల్ల దీన్ని చైనా దుఃఖదాయిని అంటారు. హెయాంగ్ హెూ నదిని పసుపు నది అని పిలుస్తారు. యాంగ్జీ నది టిబెట్‌లో ప్రారంభమై చైనా సముద్రంలో కలుస్తుంది. ఆసియా ఖండంలో అత్యంత పొడవైనది యాంగ్జీ నది. దీని పొడవు 6300 కి.మీ. చైనాలోని సాంకేతిక అద్భుతమైన త్రీగోర్జెస్ డ్యాం ఈ నదిపైనే ఉంది. మెకాంగ్ నది వియత్నాంలో అత్యంత పొడవైనది. దీని పొడవు 3640 కి.మీ.

హిందూ మహాసముద్రంలో కలిసే నదులు. సాల్వీన్ నది టిబెట్‌లో జన్మించి మార్తబాన్ సింధూ శాఖలో కలుస్తుంది. మయన్మార్ దేశంలో పొడవైంది. ఐరావతి నది మయన్మార్ ఉత్తరాన పుట్టి అండమాన్ సముద్రంలో కలుస్తుంది. ఈ నదిని మయన్మార్ జీవనరేఖ, రైస్ బౌల్ ఆఫ్ మయన్మార్ అని పిలుస్తారు. యూఫ్రటిస్, టైగ్రిస్: మెసపటోమియా నాగరికత ఈ నదుల మధ్య వర్ధిల్లింది. మెసపటోమియాను ప్రస్తుతం ఇరాక్ అని పిలుస్తున్నారు. ఈ నదులను అరేబియా ఎడారి జీవ నదులు అంటారు.

# ఆ సముద్ర ప్రవాహం... నెమ్మదిస్తోంది!

- అంటార్కిటికాలో ప్రమాదకర పరిణామం
- మంచు కరుగుదలే ప్రధాన కారణం
- వాతావరణ సమతుల్యతకు కీలకమైన ఏసీసీ
- ఇంకా నెమ్మదిస్తే ప్రపంచమంతా విపత్తులే
- 'క్లైమేట్ చేంజ్' విపరిణామానికి నిదర్శనం



పర్యావరణ మార్పుల తాలూకు విపరిణామాలు ఊహాతీత వేగంతో ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ధ్రువాల వద్ద మంచు ఎన్నడూ లేనంత వేగంతో కరిగిపోతుండటం కొన్నేళ్లుగా మనమంతా చూస్తున్న భయానక పరిణామమే. ఇది మరో పెను ప్రమాదానికి కూడా దారి తీస్తోందని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. అంటార్కిటికాలో అత్యంత బలమైన సముద్ర ప్రవాహ గతి కొన్నేళ్లుగా క్రమంగా నెమ్మదిస్తూ వస్తోందని వెల్లడించింది.

అంటార్కిటికా వద్ద భారీ మంచు ప్రమాదకర వేగంతో కరుగుతుండటమే ఇందుకు కారణమని వివరించింది. ప్రపంచ వాతావరణాన్ని క్రమబద్ధీకరించడంలో ఈ ప్రవాహానిదే అతి కీలకపాత్ర. అంతేగాక మహాసముద్రాల ప్రవాహాల గతి కూడా చాలావరకు ఈ ప్రవాహ గతిమీదే ఆధారపడి ఉంటుంది. "లక్షలాది ఏళ్లుగా సమతుల్యంగా కొనసాగుతూ వస్తున్న అత్యంత సంక్లిష్టమైన ఈ ప్రవాహం కూడా పర్యావరణ మార్పుల దెబ్బకు గాడి తప్పుతుండటం అత్యంత ఆందోళనకరం. ఇదిలాగే కొనసాగితే మానవాళి ఊహాతీతమైన పర్యావరణ విపత్తులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని అధ్యయనం హెచ్చరించింది.

**ఏసీసీ... పెట్టనికోట!**

ప్రపంచ పర్యావరణ సమతుల్యతకు అంటార్కిటికా అత్యంత కీలకమైనది. అంటార్కిటిక్ సర్కంపోలార్ కరెంట్ (ఏసీసీ)గా పిలిచే అక్కడి మహాసముద్ర ప్రవాహం ఈ విషయంలో పెద్దన్న పాత్ర పోషిస్తుంటుంది. ఇది ప్రపంచంలోనే అత్యంత బలమైన సముద్ర ప్రవాహం! పశ్చిమం నుంచి తూర్పుగా అంటార్కిటికా మహాసముద్రం పొడవునా సాగే ఈ ప్రవాహం ప్రపంచ వాతావరణాన్ని, ఇతర సముద్ర ప్రవాహాల గతిని నిత్యం నియంత్రిస్తూ ఉంటుంది. అంతేగాక ప్రధానంగా వేటాడే తత్వముండే ఇతర ప్రాంతాల్లోని సముద్ర జీవరాశులు అంటార్కిటికా జలాల్లోకి ప్రవేశించకుండా ప్రాకృతిక అడ్డుగోడలా కూడా ఏసీసీ నిలుస్తుంది.

ఒక్కమాటలో చెప్పాలంటే మానవాళి మనుగడకు ఇది పెట్టనికోట వంటిది. గ్లోబల్ వార్మింగ్ తదితరాల దెబ్బకు అంటార్కిటికాలోని అపారమైన మంచు కొన్నేళ్లుగా శరవేగంగా కరుగుతోంది. దాంతో అపార స్వచ్ఛ జలరాశి నిరంతరం సముద్రంలోకి పోటెత్తుతోంది. దాని దెబ్బకు అంటార్కిటికా మహాసముద్రంలో లవణీయత, నీటి సాంద్రత మార్పుచేర్పులకు లోనవుతున్నాయి. ఇదంతా అంతిమంగా ఏసీసీపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దాని ప్రవాహ గతి నానాటికీ నెమ్మదిస్తూ వస్తోంది.

**ఇలా చేశారు**

ఏసీసీ ప్రవాహ గతిలో మార్పు లపై ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌కు చెందిన పరిశోధకుల బృందం పరిశోధన చేసింది. అధ్యయనంలో భాగంగా పలు అంశాలపై సైంటిస్టులు లోతుగా దృష్టి పెట్టారు. ఆస్ట్రేలియాలోనే అత్యంత వేగవంతమైన సూపర్ కంప్యూటర్ జీఏడీఐ సాయంతో సముద్ర ప్రవాహాల్లో మార్పులు తదితరాలను కచ్చితంగా లెక్కగట్టారు. హెచ్చు రెజల్యూషన్‌తో కూడిన సముద్ర, యాక్సెస్%-%ఓఎం2%-%01 క్లైమేట్ మోడల్ సేవలను కూడా ఇందుకు వాడుకున్నారు.

మహాసముద్ర ప్రవాహాలపై మంచు, స్వచ్ఛ జలరాశి ప్రభావం, తద్వారా వేడిని మోసుకుపోయే సామర్థ్యంలో హెచ్చుతగ్గులు తదితరాలను నిశితంగా పరిశీలించారు. అంతిమంగా ఇవన్నీ ఉష్ణోగ్రత, లవణీయత, పవనాల గతి తదితరాల్లో ఎలాంటి మార్పులకు కారణమవుతాయో గమనించారు. మంచు కరిగి సముద్రంలోకి చేరే అపార జలరాశి ఏసీసీ ప్రవాహాన్ని వేగవంతం చేస్తుందన్న గత పరిశోధనల ఫలితాలు సరికావని స్పష్టం చేశారు. అందుకు పూర్తి విరుద్ధంగా ఏసీసీ ప్రవాహ గతి బాగా నెమ్మదిస్తోందని తేల్చారు. తాజా పరిశోధన ఫలితాలను ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ లెటర్స్‌లో ప్రచురించారు.

**పెను విపత్తులే...!**

ఏసీసీ ఒకరకంగా ప్రపంచ వాతావరణ సమతుల్యతకు ఇంజిన్ వంటిదని అధ్యయన బృంద సభ్యుడైన అసోసియేట్ ప్రొఫెసర్ భిషగ్దత్త గయేన్ వివరించారు. "మహాసముద్రాలన్నింటికీ కన్వేయర్ బెల్ట్ మాదిరిగా ఏసీసీ పని చేస్తుంది. వేడిమి, కార్బన్ డయాక్సైడ్‌తో పాటు సముద్రంలోని జీవరాశుల మనుగడకు అత్యంత కీలకమైన పలు పోషకాలు తదితరాలు పసిఫిక్, అట్లాంటిక్, హిందూ తదితర మహాసముద్రాల మధ్య సజావుగా పంపిణీ అయ్యేలా చూస్తుంది. అది గనక పడకేసిందంటే జరిగే విపరిణామాలు అన్నీ ఇన్నీ కావు" అని ఆయన స్పష్టం చేశారు. అవేమిటంటే...

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు

పలు ప్రాంతాల్లో అత్యంత వేడిమి, ఆ వెనకే అతి శీతల పరిస్థితులు

సముద్ర జలాల్లో లవణీయత పరిమాణం నానాటికీ తగ్గిపోవచ్చు

ఫలితంగా గ్లోబల్ వార్మింగ్ ప్రక్రియ మరింత వేగం పుంజుకోవచ్చు

ఇతర ప్రాంతాల సముద్ర జలాలకే పరిమితమైన నాచు, కలుపు మొక్కలు, మొలస్కా వంటి జీవులు అంటార్కిటికాలోకి ప్రవేశించవచ్చు. అదే జరిగితే అక్కడి జీవావరణ వ్యవస్థ దెబ్బ తింటుంది. ఇవి అంతిమంగా పెంగ్విన్ల వంటి స్థానిక జీవరాశుల ఆహార వనరులకు కూడా ఎసరు పెట్టవచ్చు.

**గుమ్మళ్ల సుగుణ శేఖర్ రెడ్డి,**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ కోసం ఏర్పాట్లు చేపట్టాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ కోసం, జిల్లా, మండల స్థాయిలో ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడిఓ లు, మునిసిపల్ కమీషనర్లు, సి.డి .పి.ఓ.లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతం చెయ్యాలన్నారు. అదే రోజున మహిళల భద్రత కోసం మహిళా శక్తి యాప్ ను మరియు ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో స్త్రీలు మరియు పిల్లల విభాగాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో కార్యక్రమం జరిగే ప్రదేశాలలో శక్తి యాప్ లోగో ఏర్పాటు చెయ్యాలని యాప్ గురించి మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు ఎస్పీ ఎమ్. దేవ ప్రసాద్ ను ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా జిల్లా, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఈ కార్యక్రమనికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమం లో మహిళలకు హెల్త్ చెకప్ చేయాలని, మెడికల్ క్యాంపులు పెట్టాలని, న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి మండలం మరియు యలమంచలి, నర్సీపట్నం మున్సిపాలిటీ లలో ఈ కార్యక్రమన్ని నిర్వహించలని తెలిపారు. ప్రతి మండలా నికి ఒక స్వయం సహాయక బృందం సభ్యులకు సన్మానం చెయ్యాలని, జిల్లా స్థాయిలో వివిధ రంగాల్లో విజయవంతమైన మహిళలను సన్మానించాలన్నారు. మహిళా అధికారులు కూడా హాజరుకావాలని, ఈ కార్యక్రమం కోసం మినిట్ టు మినిట్ తయారు చేయాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు ఇవ్వాలని, పీఎంఈజిపి, ఎంఎస్ఎంఈ రుణాలు, పీఎం విశ్వకర్మ, ముద్ర లోన్స్ మంజూరు చేయాలని, ప్రతి పథకం కింద ఆయా బ్యాంకుల పరిధిలో మహిళలకు రుణాలు ఇవ్వాలని, ప్రతి బ్యాంకు కూడా రుణాలు మంజూరు చేయాలని, మంజూరైన రుణాలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా లబ్ధిదారులకు అందించాలన్నారు.ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా అదనపు ఎస్పీ ఎమ్. దేవా ప్రసాద్, ఐసిడిఎస్ పిడి కె అనంత లక్ష్మి , డిఆర్డిఏ పి.డి. శాచిదేవి, డిఎంహెచ్ఓ డా. పి రవి కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగ రాజారావు, మెప్మా పిడి ఎన్ సరోజినీ , ఎస్సీ , బి సి కార్పొరేషన్ ఇ డి లు పెంటోజీ రావు, కె. పద్మ, ఎంపిడిఓ లు, సి.డి.పి.ఓ.లు మునిసిపల్ కమీషనర్లు, ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పివిటిజి కొందు గిరిజన గ్రామానికి రోడ్డు లేక ప్రజలు ఇబ్బంది

## కిలోమీటర్లు డోలు యాత్ర - లేకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన

## జిల్లా కలెక్టర్ గారు మా డొంకాడ గ్రామాన్ని సందర్శించండి



**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని కె ఎల్లవరం పంచాయితీ డొంకాడ పి వి టి జి కొందు గిరిజన గ్రామంలో 29 కుటుంబాలు180 మంది జనాభా జీవనం సాగిస్తూ ఉన్నారు.కరక ఆర్ అండ్ బి రోడ్డు నుండి డొంకాడ వరకు కిలోమీటర్నర దూరం జి ఓ నం:726 ఐ ఇన్ఫాక్ట్ నిధులు ఆర్ ఆర్ ప్రాజెక్ట్ తేది 30-10-2023 న ఒక కోటి 35 లక్షల రూపాయలు బి టి రోడ్డుకు నిధులు మంజూరు చేశారు. అప్పటి ప్రభుత్వం ఫారెస్ట్ అనుమతులు లేవని రోడ్డు పనులు మొదలు పెట్టలేదు. దీంతో ఎన్నికలు రావడంతో మా రోడ్డు పనులు జరగలేదు అని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతుంది. జనవరి 22వ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ ఆధ్వర్యంలో డోలీలు కట్టుకొని అడ్డాకులు నెత్తి మీద పెట్టుకొని వినూత్నంగా ఆందోళన నిర్వహించగా,దీనికి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ డొంకాడ గ్రామానికి ఫారెస్ట్ అనుమతులు మంజూరు చేశామని,జిల్లాలో ఎక్కడ ఫారెస్ట్ అనుమతులు సమస్యలు లేవని పి ఆర్ ఈ ఈ ఈరునాయుడు తెలిపారు. నేటి వరకు ఎన్నికలు కోడ్ ఉందని వల్ల పనులు ప్రారంభించలేదని పి ఆర్ అధికారులు చెబుతున్నారు, స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాల అవుతున్న మా కోందు ఆదివాసి గిరిజన గ్రామమైన గత సంవత్సరంలో రోడ్డుకి నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభించిన ఒప్పుకోవడంతో గత సంవత్సరం కాలంలో తాంబలి జ్యోతి,గేమిల లక్ష్మి, తాంబల సీత వీరు ముగ్గురు గర్భిణీ స్త్రీలు మార్గం మధ్యలోనే డోలీలు తీసుకెళు న్న సమయంలో డొంకల్లో డెలివరీ అవ్వడం జరిగింది అని వారు గోడును వెళ్ళబుచ్చుకొన్నారు. నేడు డిజిటల్ ఇండియా అభివృద్ధి అవుతున్న సమయం లో ప్రధానమంత్రి జన్మాన్ అనేక కార్యక్రమాలు పేపర్లో ప్రకటిస్తున్నారు. కానీ పివిటిజి ఆదివాసి కొంది మహిళలైన మేము మా బిడ్డలకు డొంకల్లో జన్మనిస్తున్నాము.ఈ సభ్య సమాజానికి సిగ్గుచేటు, నాన్ షెడ్యూల్ ప్రాంతం కావడంవల్ల మాకు కనీసం అటువంటి సౌకర్యాలు కల్పించాలి, మా గ్రామంలో 13 మంది స్కూల్ పిల్లలు జిల్లేడుపూడి ఎం పి పి స్కూల్ కి రాను పోను ఆరు కిలోమీటర్ల దూరం,డొంకల్లో నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి,వర్షాకాలం వస్తే స్కూలు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు. గతంలో ప్రత్యామ్నాయ స్కూల్ ఉండేది, నేడు స్కూల్ తీసేయడంతో 6 కిలోమీటర్ నడిచి వెళ్లవలసిన పరిస్థితి, మా గ్రామంలో 16 మందికి ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు లేవు, మా గ్రామస్తులకు జాబ్ కార్డులు యిప్పించాలని, రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలని, డోలీలతో వినోద్ కార్యక్రమాన్ని కరక ఆర్ %డ%బి రోడ్డు వరకు డోలి యాత్ర నిర్వహించడం జరిగింది అని, ఇప్పటికైనా రోడ్డు పనులు ప్రారంభించక పోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద డోలీలతో ఆందోళన నిర్వహిస్తాం అని గ్రామస్తులు ముక్త కంఠంతో తెలియచేసారు.ఈ కార్యక్రమం లో తంబలి అప్పారావు, తాంబలి సత్తిబాబు,మర్రి పోతురాజు, ఆదివాసి గిరిజన మహిళలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో బయటపడ్డ కూటమి పార్టీల విభేదాలు

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఓటమి



ఉత్తరాంధ్రలో కూటమి ప్రభుత్వానికి దెబ్బ పడింది.ఇది కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 8 నెలల్లో తొలి పరాజయంగా భావించాలి.టీడీపీ, జనసేన బలపరచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకాలపాటి రఘువర్మ ఘోర పరాజయం అధికార పార్టీలకు మింగుడు పడడం లేదు. పాకాలపాటిని ఓడించి ఘన విజయం సాధించిన బీజేపీ బలపరిచిన పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులనాయుడి విజయం కోలుకోలేని దెబ్బగా భావిస్తున్నారు. ఉత్తరాంధ్రలోఈ ఓటమికి టీడీపీ,జనసేన పార్టీలు జీర్ణించులేక పోతున్నారు. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో గాదె రఘువర్మపై 331 ఓట్ల ఆధిక్యత సాధించడం విశేషం.రెండో ప్రాధాన్యత ఓట్లతో గాదె విజయం సాధించారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు కూటమి పార్టీల్లో విభేదాలు సృష్టించిందని చెప్పవచ్చు. ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మను టీడీపీ,జనసేన మద్దతు పలకగా, విజయం సాధించిన పీఆర్టీయూ అభ్యర్థికి బీజేపీ మద్దతు ఇచ్చింది.మొత్తం 10 మంది పోటీలో ఉంటే ఎనిమిది మందిని ఎలిమినేట్ చేసారు.ఎనిమిదో రౌండ్ నాటికి రఘువర్మ , గాదె మిగిలారు. బీజేపీ మద్దతు పలికిన అభ్యర్థిని గెలిపించడం టీడీపీ,జనసేనలు బలపరిచిన అభ్యర్థిని ఓడించడం వెనుక ఉత్తరాంధ్ర ప్రజలు ఆయా పార్టీలను వ్యతిరేకించే నని వైసీపీ వర్గాలు ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో మంత్రి అచ్చెంనాయుడు మాత్రం వీరిద్దరూ మా కూటమి పార్టీలు బలపరచిన అభ్యర్థులు కావున ఎవరు గెలిచినా అది కూటమి గెలుపుగా భావించాలని ప్రకటించడం గమనార్హం. ఈ మూడు జిల్లాలలో దాదాపు 100 నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికలు జరిగాయి. పాకాలపాటి అభ్యర్థిత్వం ఖరారు తరువాత బీజేపీ నిశబ్దంగా చాపక్రింద నీరులా మద్దతు కొనసాగించింది.స్వతంత్ర అభ్యర్థిగా గాదె రంగంలోకి దిగి విజయం సాధించడం వెనుక ప్రభుత్వ ఉద్యోగుల వ్యతిరేకత లేక ప్రజల వ్యతిరేకతా అనేది టీడీపీ జనసేన పార్టీలే తేల్చుకోవాలని విశ్లేషకులు భావిస్తున్నారు. టీడీపీ ఎంపీ భరత్ బహిరంగంగా సంఘీభావం ప్రకటించినా సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మ ఓటమి పాలవడం టీడీపీకి జీర్ణించుకోలేని దెబ్బగా భావించవచ్చు. భరత్ స్థానిక బీజేపీ నాయకులతో సమన్వయం చేసుకోలేకపోవడం ఓటమికి కారణమని తెలుస్తున్నది.తమ పార్టీకే చెందిన స్థానిక ఎమ్మెల్యేలు,నాయకులతో భరత్ సమన్వయం చేసుకోలేదని, అధిష్టానం నుంచి సహకరించమని ఆదేశాలు వచ్చినా బీజేపీ నాయకులను కలుపుకుపోవడంలో భరత్ విఫలం అయ్యారని విశ్లేషకులు భావిస్తున్నారు. 656 ఓట్లు ఈ ఎన్నికల్లో చెల్లకపోవడం నిజంగా శోచనీయం.దాదాపు 60 శాతం ప్రభుత్వఉపాధ్యాయులు ఈ ఎన్నికల్లో వ్యతిరేకంగా వేసినట్లు ఓట్లసరళి చెబుతున్నది.ఏదిఏమైనా కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర పై మరింత శ్రద్ధ పెట్టి అభివృద్ధి పై దృష్టి పెట్టాలి.ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.దాంతో పాటు కూటమి పార్టీ లలో సమన్వయం లేకపోవడం కూడా ఈ పరాజయానికి ప్రధాన కారణం. ఏదిఏమైనా ఉత్తరాంధ్రపై ప్రభుత్వం మరింత శ్రద్ధ పెట్టి ప్రజల మనస్సులను, ముఖ్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయుల మద్దతు పొందాల్సిఉంది.

**యం.వి.రామారావు, 8074129668**

# డంపింగ్ యార్డ్‌లో షెడ్ నిర్మాణం నిలుపుదల చేయాలి

## ఎమ్మెల్యే కొణతాల





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జీవీఎంసీ జోన్ పరిధిలో రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా చెత్త డంపింగ్ యార్డ్ జీవీఎంసీ ఆవరణలో ఉండడం దురదృష్టకరం, ఇటువంటి తరుణంలో, మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఎన్నికల సమయంలో ఈ ప్రాంతీయుల కోరిక మేరకు ఈ డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుండి తరలించి ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యను పరిష్కరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగా స్థల సేకరణ చేపట్టడం కోసం ప్రయత్నాలు ప్రారంభించడం జరుగుతుంది, ఈ సమయంలో గత ప్రభుత్వ హయాంలో ఈ డంపింగ్ యార్డ్ స్థలములో షెడ్ నిర్మాణం చేపట్టి చెత్తను పొగు చేసే విధంగా ఏర్పాటు చేసి ఉన్నారు, దానికి అనుగుణంగా ఈ అధికారులు అనాలోచిత నిర్ణయాలతో ఇప్పుడు డంపింగ్ యార్డ్ లో పెద్ద షెడ్ నిర్మాణానికి పూనుకున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ నిర్మాణాలను నిలుపుదల చేయాలని ఆదేశించి ఉన్నారు, ఇటువంటి ఆనాలోచిత నిర్ణయాలు ఇకపై తీసుకోకుండా అధికారులపై చర్యలు తీసుకోవలసినదిగాను మరియు ఈ షెడ్ నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని రేపు మన జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వదలుచుకున్నాం.

# పోక్స్ కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బత్తి రాజశేఖర్ నియామకం



**కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):-** విశాఖపట్నం పార్లమెంటరీ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు, న్యాయవాది, బత్తి రాజశేఖర్ కి విశాఖపట్నం పోక్స్ కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమిస్తూ మంగళవారం జీవోను విడుదల చేశారు.రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆశీస్సులతో ఉత్తరాంధ్ర మొట్టమొదటి తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత ఫస్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఇవ్వడం మంచి పరిణామమే అని చెప్పాలి, న్యాయవాది బత్తి రాజశేఖర్ మొదటి నుంచి టిడిపి కి మంచి సేవలు అందించడం జరిగింది, వాళ్ల కుటుంబం అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండల కేంద్రం లో రాజశేఖర్ తండ్రి బత్తి సన్యాసి నాయుడు టిడిపి కి ఎంతో సేవ చేశారు. టిడిపిలో కే కోటపాడు మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పనిచేసే ఉన్నారు. రాజశేఖర్ విశాఖపట్నం పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షునిగా కొన్ని రోజుల్లోనే పార్టీ లీగల్ సెల్ కి ఎన్నో సేవలందించి లీగల్ సెల్ ను ఒక తారస్థాయికి తీసుకెళ్లడం జరిగింది, దాంతో రాజశేఖర్ లోకేష్ దృష్టిలో పడడం ఆయన మన్ననలు పొందడం జరిగడంతో మొన్న జరిగిన ఎలక్షన్స్ లో లీగల్ సెల్ సేవలు అమోఘంగా ఉన్నాయి. అన్నది అందరికీ తెలిసినవే, అలాగే విశాఖ ఎంపీ శ్రీ భరత్ ఆశీస్సులు మరియు ఎమ్మెల్యేలు అందరు ఆశీస్సులు, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆశీస్సులు, జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి ఆశీస్సులు పూర్తిగా రాజశేఖర్ సొంతమే, మరియు స్టేట్ లీగల్ సెల్అధ్యక్షులు పోసాని వెంకటేశ్వరరావు ఆశీస్సులు మెండుగా ఉండడం రాజశేఖర్ అదృష్టమే, జిల్లా మరియు స్టేట్ నాయకులకు ఇష్టమైన మరియు కష్టపడిన వ్యక్తి మా రాజశేఖర్ అని లీగల్ సెల్ గర్వంగా చెప్పుకుంటారు, అయితే పోక్స్ కోర్టు మూడు జిల్లాలు అయిన విశాఖపట్నం అనకాపల్లి ,అల్లూరి సీతారామరాజు, కీ స్పెషల్ పబ్లిక్ పాసిక్యూటర్ కావటం విశేషం, మాడుగుల నియోజవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి , అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తదితరులు అందరూ కూడా బత్తి రాజశేఖర్ కి శుభాకాంక్షలు తెలిపారు. బత్తి రాజశేఖర్ మాడుగుల నియోజవర్గ వ్యక్తి కావడం చాలా ఆనందంగా ఉందంటూ ఇక్కడ ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తైపురంలో కోట్ల రూపాయల ప్రభుత్వం భూమి ఆక్రమణ..!

● కంచె చేను మేస్తే కాపాడేది ఎవరు అన్న చందంగా రెవిన్యూ అధికారులు తీరు..!! ● కులం కార్డుతో హెచ్చరిక బోర్డు లు ను సైతం తొలగించి దర్జాగా భూ కబ్జా..!! ● రెవిన్యూ అధికారుల కళ్లకు గంతలు కట్టి చోటా రాజకీయ నాయుకుల కబ్జాల పర్వం..!! ● స్థానిక ఎమ్మెల్యే కు పిర్యాదు చేసిన పంచాయతీ టీడీపీ నేత..? ● మమ్ముళ్ల మత్తులో చోద్యం చూస్తున్న రెవిన్యూ అధికార యంత్రాంగం..!!



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని తైపురం పంచాయితీ రెవిన్యూ పరిధిలో కులాన్ని అడ్డుపెట్టుకొని కోటి రూపాయల ప్రభుత్వం భూమి అక్రమార్కుల ఆక్రమణ కు గురైపోతుంది. సర్వే నెంబర్లు 170,171 జిరాయితీ భూములను వాటిని ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 168 లో గెడ్డ పోరంబోకు 14 ఎకరాలు దీనిలో కొంత భూమి ని కులం చాటున దౌర్జన్యం గా అక్రమించుకుంటున్నారు. గతం లో రెవిన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు లు పెట్టారు. హెచ్చరిక బోర్డు లు ను సైతం తొలగించి దర్జాగా చుట్టూ సిమెంట్ స్తంబాలు తో ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. ఈ అక్రమణలు పై అధికారులు కి పలు ఫిర్యాదు లు వచ్చిన మమ్ముళ్ల మత్తులో పడి ఏమి ఎరగనట్టు మండలం తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, విఆర్ఓ నిమ్మకు నీరెత్తినట్లు చూసి చూడకుండా మొద్దు నిద్ర వహిస్తుండడం తో రెవిన్యూ అధికారులు పై పలు విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. రెవిన్యూ అధికారులు కళ్ళకు గంతలు కట్టిన చోటా రాజకీయ నాయుకులు ఎవరు అన్నది మండలంలో ఇప్పుడు చర్చంసనీయంగా,హాట్ టాపిక్ గా మారింది. ఈ సర్వే నెంబర్లు లో అక్రమణలు పై స్థానిక పంచాయతీ పెద్దలు స్థానిక ఎమ్మెల్యే కు, పిర్యాదు చేసిన అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడం వెనుకాల అంతర్యం అంటుంబట్టటం లేదు. ఇటీవల మండలంలో ఆర్. శివరాం రెవిన్యూ లో పేద ముసలమ్మ పశువులు పాక వేసుకుంటే అది ప్రభుత్వ భూమి అని ఆగ మేఘాలు మీద పాక ను తొలగించిన రెవిన్యూ అధికారులు కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూమి అక్రమణలు కు గురైపోతుంటే రెవిన్యూ యంత్రాంగం మామ్ముళ్ల మత్తు నిద్ర విడకుండా నిద్రవస్థలో ఉండడం విడ్డురంగా ఉంది. చట్టం పేదలకు మాత్రమే పెద్దలకు చుట్టం అని రెవిన్యూ యంత్రాంగం నిరూపింస్తుంది. తైపురం సర్వే నెం.168 ఆక్రమణలు పై జిల్లా రెవిన్యూ అధికారులు కు, దళిత బహుజనులు పిర్యాదు చేసిన ఎమ్మెల్సి ఎన్నికలు కోడ్ చాటున కోట్ల ఖరీదైన ప్రభుత్వ భూమి చాటుగా మాటుగా, మెల్లగా చల్లగా ఆక్రమణ జరిగిపోతున్నాయి.

అక్రమార్కులు ఈ భూమిని కబ్జా చేసి ఆ భూమి చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేసి దాని వంక ఎటువంటి అధికారులు చూడకుండా అమ్యా మ్యాలు ముట్ట చెప్పారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గతంలో అదే స్థలంలో ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేసిన ట్టు స్థానిక వీఆర్ఏ తెలిపినప్పటికీ రెవెన్యూ అధికారులు నేడు అవేమీ పట్టనట్లు చూసి చూడకుండా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. స్థానిక విఆర్ఓ కు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దృష్టికి కొంతమంది మీడియా ప్రతినిధులు ఈ సమస్యను తీసుకు వెళ్లినప్పటికీ ఎటువంటి చలనం కనబడటకపోవడం విచిత్రం గా అనిపిస్తుంది.

కేవలం చట్టం పేదల పై మాత్రమే ఉపయోగిస్తారని పెద్దలకు చుట్టం అని నిరూపించిన ఘటనలు స్పష్టంగా కనబడుతున్న తరుణంలో మండలం లోని రెవిన్యూ శాఖ అధికారులు మౌనం వహించడం తో అవినీతి ఎంత పెద్ద మొత్తంలో జరిగిందో అనే విధంగా పలు అనుమానాలకు బలం చేకూరుతుందని స్థానిక ప్రజా సంఘాల ఆరోపిస్తున్నాయి. తైపురం గ్రామపంచాయతీ టిడిపి నాయకుడైన పల్లా చిన్న పలుదపాలుగా స్థానిక ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేసి నిరుపేదలకు దక్కాల్సిన భూమిని కబ్జా చేస్తున్నారని తెలిపినప్పటికీ ప్రయోజనం లేదని వాపోతున్నారు. ఇదే అదునుగా సందడిలో గుట్టు చప్పుడు కాకుండా కబ్జాదారులు ఎమ్మెల్సీ ఎన్నికలు కోడ్ చాటున ఆక్రమణ చేసిన భూమి చుట్టూ ఇనుప ముళ్ల కంచె ఏర్పాటు చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప ఆక్రమణల తొలగింపులో ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఇలా అయితే మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందని ఇదే ధోరణి కొనసాగితే పేదవాళ్ల భూములను కూడా ఆక్రమించుకునే పరిస్థితి వస్తుందని ప్రజల భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధించిన శాఖ జిల్లా కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి, స్పందించి బుచ్చయ్యపేట మండలంలో జోరుగా జరుగుతున్న భూ కబ్జాలు, ఆక్రమణదారులపై చర్యలు చేపట్టి ప్రభుత్వ భూములను రక్షించాలని పలు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# తేనెను ఇలా తీసుకుంటే.. విషంగా మారుతుంది



తేనె, ప్రతి ఒకరి వంటగదిలో కామన్‌గా ఉంటుంది. చాలామందికి ఉదయం లేవగానే తేనె, నిమ్మరసం వేసిన నీళ్లు తాగడం అలవాటుగా ఉంటుంది. తేనెలో ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయి. తేనె రోజూ తీసుకుంటే.. రోగనిరోధకశక్తి మెరుగుపడుతుంది. తేనెలో క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం వంటి మినరల్స్‌తో పాటు, విటమిన్ సి, విటమిన్ బి వంటి విటమిన్లు, ప్రొటీన్లు కూడా ఉంటాయి. ముదురు రంగు తేనెలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. తేనె తీసుకుంటే..శ్వాస సంబంధమైన సమస్యలు తగ్గుతాయి. ఎన్నో పోషకాలు ఉన్న తేనెను మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

అయితే.. తేనెను కొన్ని విధాలుగా తీసుకుంటే.. విషంగా మారే ప్రమాదం ఉందని.. ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సద్గురు అన్నారు. ఈ విషయంపై సద్గురు ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేశారు. తేన మన శరీర వ్యవస్థపై చాలా ప్రభావం చూపుతుందని సద్గురు అన్నారు. తేనెను ఒక నిర్దిష్ట పద్ధతిలో తీసుకుంటే.. విషంగా మారే అవకాశం ఉందని అన్నారు.

**ఇలా తీసుకోవద్దు..** తేనెను వివిధ మార్గాల్లో తీసుకుంటారని, తేనె కూడా శరీరంపై వివిధ రకాలుగా ప్రభావం చూపుతుందని సద్గురు ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో అన్నారు. కేవలం తేన మాత్రమే తీసుకుంటే ఒకలా, వేడి నీటితో, చల్లని నీటితో తీసుకుంటే.. వేరే విధంగా శరీరంపై ప్రభావం చూపుతుందని అన్నారు. గోరువెచ్చని నీటితో తేన తీసుకునేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తేనెను వేడినీటిలో వేస్తే విషంగా మారుతుందని, అందువల్ల దానిని వేడినీటిలో, మరిగేనీటిలో వేయకూడదని అన్నారు.

తేనెను వండాల్సిన అవసరం లేదని. ఫారిన్ దేశాల్లోలో హనీ కేక్స్ తయారు చేస్తారని అన్నారు తేనెను ఒక నిర్దిష్ట ఉష్ణోగ్రతలో వండితే.. వెంటనే విషం కిందమారే ప్రమాదం ఉందని అన్నారు.

**ఎలా తీసుకోవాలి..** తేనెను అలానే తినడం ఉత్తమ మార్గం అని నిపుణులు చెబుతున్నట్లు.. సద్గురు అన్నారు. మీరు పాలలో, నీటిలో వేసుకుని తాగాలనుకుంటే.. అవి పూర్తిగా చల్లారిన తర్వాత తాగితే మంచిదని చెప్పారు.

ఆయుర్వేదం ప్రకారం తేనెను వేడి చేయడం లేదా ఉడికించడం వంటివి చేయకూడదు. 40 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకన్నా ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద వేడి చేయడం వల్ల కెమికల్ మార్పులు జరుగుతాయి. వేడి తేనె తాగడం వల్ల విషపూరిత అణువులు జీర్ణ వ్యవస్థ శ్లేష్మ పొరలకు అంటుకుని అమా అనే టాక్సిన్ గా మారుతాయి. దీనివల్ల కడుపునొప్పి కలగవచ్చు. శ్వాసక్రియ, ఇన్సులిన్ సెన్సిటివిటీ, చర్మ వ్యాధులు, బరువు పెరుగడం వంటివి జరుగుతాయి.

# జికా వైరస్ ఎందుకొస్తుంది.. లక్షణాలు ఏంటి?




జికా వైరస్.. దోమల నుంచి వచ్చే సమస్యలో జికా వైరస్ ఒకటి. జికా వైరస్ సోకితే ఆరోగ్య సమస్యలు తప్పవు. ముఖ్యంగా గర్భిణీలు ఈ వైరస్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. గర్భిణీలకు ఈ వైరస్ సోకితే పుట్టే పిల్లలు తక్కువ సైజులో పుడతారు. వారి మెదడు పూర్తిగా అభివృద్ధి చెందదు. జికా వైరస్ సోకిన గర్భిణీలకు చాలా వరకూ ఇలానే పిల్లలు పుట్టారు. దీంతో గర్భిణీలు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

**కారణాలు ఇవే..** ఎక్కువగా దోమల కారణంగా వ్యాపిస్తుంది జికా వైరస్. దీంతో పాటు లైంగిక సంబంధాలు కూడా మరో కారణం. ఇక రక్త మార్పిడి ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చెబుతోంది. కానీ, నిర్థారణ కాలేదు.

**లక్షణాలు..** జికా వైరస్ సోకితే కొంతమందికి తేలికపాటి లక్షణాలు ఉంటాయి. అయితే మరి కొంతమందికి ఎలాంటి లక్షణాలు కనిపించడం లేదు. దీంతో వైరస్‌ని గుర్తించడం కష్టం.. లక్షణాల విషయానికొస్తే..

సాధారణ జ్వరం, తలనొప్పి, దద్దుర్లు, కీళ్ళు, కండరాల నొప్పి, కళ్ళ మంట, అలసట, పొత్తి కడుపులో నొప్పి, కొంత మందికి ఈ లక్షణాలు ఏవి ఉండవు.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..**

జికా వైరస్ చాలా వరకూ దోమల కారణంగా వస్తుంది. కాబట్టి.. దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలి. నిండుగా బట్టలు వేసుకోవాలి. వీలైనంత వరకూ ఇంటి తలుపులు, కిటికీలకు మెష్‌ని పెట్టించడం మంచిది. అదే విధంగా దోమల వికర్షణ లేపనాలు వాడడం మంచిది. వైరస్ సోకిన వారికి దూరంగా ఉండాలి. వారిని ముద్దుపెట్టుకోవడం, ముట్టుకోవడం, లైంగిక కార్యక్రమాలకి పాల్పడడం చేయకూడదు. వారి దగ్గరికి వెళ్ళి వచ్చాక కచ్చితంగా చేతులను శుభ్రంగా కడగాలి. మాస్క్ వాడుతుండాలి.

**దోమలు దూరమయ్యేందుకు..** ఇంటిని, ఇంటి పరిసరాలను శుభ్రం చేస్తుండాలి. అదే విధంగా నీటి నిల్వలు లేకండా చూసుకోవాలి. చుట్టూ ఉన్న పరిసరాల్లో చెత్త పేరుకోకుండా చూసుకోవాలి. దోమల తెరలు వాడాలి.

**వైరస్ సోకినట్లు గుర్తిస్తే..** ఒక వేళ వైరస్ సోకినట్లుగా అనుమానిస్తే మందుగా వైద్యుల దగ్గరికి వెళ్ళి పరీక్ష చేయించుకోవాలి. సొంత వైద్యం ఎప్పుడు మంచిది కాదు. నొప్పులకి ట్యాబ్లెట్స్ వాడకుండా వైద్యులు సూచించిన మాత్రలు మాత్రమే తీసుకోవాలి. డీహైడ్రేషన్ కాకుండా చూసుకోవాలి.

## చాక్లెట్స్ తింటే ఆరోగ్యానికి మంచిదా..



చాక్లెట్స్.. ఈ పేరు చెప్పగానే అందరికీ నోరూరుతుంటుంది. చాలా మంది పిల్లల దగ్గరికి వెళ్తుంటే ముందుగా వారికి ఇచ్చే గిఫ్ట్ ఈ చాక్లెట్స్. పిల్లల ముందు విలువైన వస్తువులు, చాక్లెట్స్ ఇవి రెండు పెడితే వారు ముందుగా చాక్లెట్స్‌నే తీసుకుంటారు. అంతగా వారిని అట్రాక్ట్ చేస్తాయి చాక్లెట్స్. పిల్లలే కాదు.. వీటి రుచికి పెద్దలు కూడా పడిపోవాల్సిందే. అందుకే చాలా మంది పెద్దవారు కూడా చాక్లెట్స్‌ని ఇష్టంగా తింటుంటారు. అయితే వీటిని తినడం వల్ల కేవలం నోటికి రుచి ఇచ్చినట్లే కాదు.

చాక్లెట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. వీటిని తినడం వల్ల షుగర్, గుండె సమస్యలు, హైపర్ టెన్షన్ వంటి సమస్యలు చాలా వరకూ దూరమవుతాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అదే విధంగా వీటిని తినడం వల్ల మతిమరుపు వంటి సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు.

**డార్క్ చాక్లెట్స్ బెస్ట్..** అయితే చాక్లెట్స్ అన్నింటిలో డార్క్ చాక్లెట్స్ చాలా మంచిది. ఇది కోకో పౌడర్‌తో తయారవుతాయి. ఇందులో కొవ్వు, పంచదార శాతం తక్కువగా ఉంటుంది. కాబటి మిగతా చాక్లెట్స్‌తో పోల్చితే ఇవి చాలా మంచిది.

**చాక్లెట్స్ తినడం వల్ల కలిగే లాభాలు..**

చాక్లెట్స్ తినడం వల్ల శరీరంలో ప్రత్యేకమైన రసాయనాలు విడుదల అవుతాయి. ఇవి మన ఆరోగ్యానికి చాలా మంచివి. వీటి వల్ల ఆనందంగా ఉంటాం.

మతిమరుపు వంటి సమస్యలు దూరమవుతాయి.

వారానికి ఓ సారి తినడం వల్ల బ్రెయిన్ ఆరోగ్యం బాగుంటుంది.

గుండెకి కూడా మంచిది.

స్ట్రోక్స్ వంటి సమస్యలు తగ్గుతాయని కొన్ని అధ్యయనాల్లో కనుగొన్నారు.

గర్భిణీలు తినడం వల్ల పిండం పెరగడానికి మేలు చేస్తుంది.

ఇది ఆక్సిజన్ లెవల్స్ పెంచుతుందని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. దీని కారణంగా అథ్లెట్స్ ఎక్కువ శ్రమ పడేందుకు సాయపడుతుంది.

**నార్మల్ చాక్కెట్స్ డార్క్ చాక్లెట్స్ మధ్య తేడా..**

100 గ్రాముల చాక్లెట్స్‌లో శక్తి 531 కేలరీలు ఉండగా.. డార్క్‌చాక్లెట్స్‌లో 556 గ్రాములుగా ఉంటుంది.

100 గ్రాముల చాక్లెట్స్‌లో ప్రోటీన్ 8.51 గ్రాములు ఉండగా.. డార్క్ చాక్లెట్స్‌లో 5.56 గ్రాములు

100 గ్రాముల చాక్లెట్స్‌లో కార్బోహైడ్రేట్ 58 గ్రాములు ఉండగా.. డార్క్ చాక్లెట్స్‌లో 60.49గా ఉంటుంది.

100 గ్రాముల చాక్లెట్స్‌లో కొవ్వు 30.57 ఉండగా..డార్క్ చాక్లెట్స్‌లో 32.4 గ్రాములుగా ఉంటుంది.

100 గ్రాముల చాక్లెట్స్‌లో చక్కెర 54 గ్రాములు ఉంటే.. డార్క్ చాక్లెట్స్‌లో 47.56 గ్రాములు ఉంటుంది.

100 గ్రాముల చాక్లెట్స్‌లో ఐరన్ 0.91 మిల్లీ గ్రాములు కాగా.. డార్క్ చాక్లెట్స్‌లో 2.13 మిల్లీ గ్రాములు ఉంటుంది.

స్వీట్ చాక్లెట్స్, డార్క్ చాక్లెట్స్ ఇవన్నీ కూడా బయట షాప్స్, ఆన్లైన్‌లో దొరుకుతుంటాయి.

**చాక్లెట్స్‌తో నష్టాలు..** ఇప్పటి వరకూ చాక్లెట్స్ తినడం వల్ల కలిగే లాభాలను చూశాం. ఇక నుంచి వీటి వల్ల నష్టాల గురించి కూడా తెలుసుకుందాం.

**పళ్ళు పుచ్చిపోవడం..** వీటిని ఎక్కువగా తింటే పళ్ళు పుచ్చిపోతాయి.

చాక్లెట్స్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుంది. బరువు తగ్గాలని, మెయింటెయిన్ చేయాలనుకునేవారు వీటిని మితంగా తీసుకోవటమే మంచిది.

**దంత సమస్యలు :** చాక్లెట్స్‌లోని కోకోలో టైరమైన్, హిస్టమైన్, ఫెనిలాలమైన్ కారణంగా మైగ్రేన్స్ పెరుగుతాయి.

# స్వీట్స్, జంక్ ఫుడ్, ప్యాకేజీ ఫుడ్స్‌కు దూరంగా ఉంటే షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది

అధునిక జీవన శైలి కారణంగా ప్రపంచవ్యాప్తంగా చాలా మంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) అంచనాల ప్రకారం ప్రపంచంలో దాదాపు 422 మిలియన్ల మంది డయాబెటిస్ బారిన పడ్డారు. షుగర్ కారణంగా..ప్రతి సంవత్సరం 1.5 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఒక సారి షుగర్ వ్యాధి వస్తే.. జీవితాంతం మందులు వేసుకుంటూనే ఉండాలి. దీనికి శాశ్వత నివారణ లేదు. డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచుకుంటే.. నార్మల్ లైఫ్ గడపవచ్చని నిపుణులు అంటున్నారు. షుగర్ పేషెంట్స్ పోషక ఆహారం, తేలిక పాటి వ్యాయామం చేయాలని వైద్యులు, నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఇవి మధుమేహాన్ని నియంత్రించడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయని నిపుణులు అంటున్నారు.

ప్యాంక్రియాస్ ఇన్సులిన్ అనే హార్మోన్‌ను తయారు చేయడం ఆపివేసినప్పుడు, తక్కువగా ఉత్పత్తి చేసినప్పుడు.. డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ తగినంత ఉత్పత్తి కాకపోయినా, సమర్థంగా పనిచేయకపోయినా రక్తంలో గ్లూకోజు స్థాయులు పెరిగిపోతాయి. రక్తంలో చక్కెర స్థాయులను కంట్రోల్‌లో ఉంచుకోవడం చాలా ముఖ్యం. చక్కెర స్థాయులను నిర్లక్ష్యం చేస్తే.. గుండె సమస్యలు, హైపర్‌టెన్షన్, కిడ్నీ సమస్యలు, కంటి సమస్యలు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. డయాబెటిస్‌ను నియంత్రించడానికి చాలా మందులు ఉన్నాయి. అయితే, కొన్ని సులభమైన మార్గాలను పాటిస్తే.. షుగర్ వ్యాధిని కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.

"నేను 5 సంవత్సరాలకు పైగా షుగర్ పేషెంట్స్‌ను ట్రీట్ చేస్తున్నాను. 1000 మందికి పైగా డయాబెటిక్ పేషెంట్స్ నన్ను సంప్రదించారు. వారిలో 96% మందికి పాజిటివ్ రిజల్ట్స్ వచ్చాయి. ఈ ఐదు విషయాలు మానేస్తే.. కేవలం 15 రోజుల్లో మీ రక్తంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. నేను మీకు హామీ ఇస్తున్నాను."- దీక్షా భావ్సార్, ఆయుర్వేద డాక్టర్




నిశ్చల జీవనశైలికి దూరంగా ఉండండి..

డయాబెటిక్ పేషెంట్స్, ప్రతిరోజూ కచ్చితంగా 40 నిమిషాల ఏదొక వ్యాయామం చేయడం (నడక/ సైక్లింగ్/ కార్డియో/యోగా), 20 నిమిషాల ప్రాణాయామం చేయాలి. మీరు షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవాలంటే.. చురుకుగా ఉండటం చాలా అవసరం. దీని వల్ల, రక్త ప్రసరణ బాగా జరుగుతుంది,శరీరంలోని ప్రతి కణానికి తగినంత ఆక్సిజన్ అందుతుంది, లివర్ డీటాక్స్ అయ్యి.. ఇన్సులిన్ సరిగ్గా విడుదల చేస్తుంది.

ఈ ఆహారానికి దూరంగా ఉండండి..

స్వీట్స్, జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారం, ప్యాకేజ్ ఫుడ్స్‌కు దూరంగా ఉండండి. చక్కెర, ఉప్పు, మైదాతో చేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండండి. పెరుగ, గ్లూటెన్ ఎక్కువగా ఉండే ఆహారాలు తక్కువగా తీసుకోండి. వీటికి బదులుగా తాజా పండ్లు, కూరగాయలు తీసుకోండి. ఆవు పాలు, నెయ్యి కూడా తక్కువ మోతాదులో తీసుకోవాలి. జొన్నలు, రాగులు, సజ్జలు వంటివి మీ ఆహారంలో చేర్చుకోండి.

త్వరగా డిన్నర్ చేయండి..

షుగర్ పేషెంట్స్ త్వరగా డిన్నర్ చేయడం మంచిది. మీ రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడానికి, గుండె సమస్యలకు దూరంగా ఉండటానికి ఇది సులభమైన మార్గాల్లో ఒకటి. వీలైతే, సూర్యాస్తమయానికి ముందు రాత్రి భోజనం చేయండి. రాత్రి 8 గంటల లోపు భోజనం చేయడం మంచిది.

తిన్నవెంటనే నిద్రపోవద్దు..

షుగర్ సమస్య తీవ్రంగా ఉన్నవారు.. పగలు అసలు నిద్రపోకూడదు. పగలు నిద్రపోవడం వల్ల శరీరంలో కఫ దోషం పెరుగుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. రాత్రిపూట కూడా- భోజనం చేసిన 3-4 గంటల తర్వాత నిద్రపోవాలని డా. దీక్షా సూచించారు.

మందుల మీదే ఆధారపడొద్దు..

ఆరోగ్యకరమైన లైఫ్‌స్టైల్ ఫాలో అవకుండా.. కేవలం డయాబెటిస్ మందుల మీద ఆధారపడితే.. చిన్నవయసులోనే కిడ్నీ, లివర్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని డా. దీక్షా హెచ్చరించారు. హెల్తీ లైఫ్‌స్టైల్, ఆరోగ్యకరమైన ఆహారంతో షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని అంటున్నారు.

# పసుపును వాడితే పైల్స్ తగ్గుతాయి



పైల్స్ వస్తే ఆ బాధ వర్ణనాతీతం. ఈ సమస్య ఉన్నవారు నరకయాతన అనుభవిస్తారు. వారికి ముళ్ల కంపపై కూర్చున్నట్టే ఉంటుంది. ఒక చోట కూర్చోలేరు.. నడవలేరు.. వారి బాధ పక్కవారితో పంచుకోలేరు. 'పైల్స్' సమస్య ఈ రోజుల్లో చాలా మందిని ఇబ్బంది పెడుతుంది. పైల్స్ వల్ల ప్రాణాలుకు ప్రమాదం లేకపోయినా.. . మల విసర్జనకు వెళ్లినప్పుడు పడే రక్తం కంగారు పెడుతుంది. మలద్వారం వద్ద నొప్పి, మంట తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది.

పైల్స్ ఉబ్బిన రక్తనాళాలు ఏదైనా ఒత్తిడి పెరిగినప్పుడు, లేదా రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడినప్పుడు రక్తనాళాల్లో వాపు ఏర్పడవచ్చు. మలద్వారం వద్ద ఈ వాపు ఏర్పడినప్పుడు దాన్ని 'పైల్స్' అంటారు. మొలలు చూసేందుకు పిలకలుగా కనపడినా రక్తంతో ఉబ్బి ఉంటాయి. ఇవి మలద్వారం వెంట బయటకు పొడుచుకొని వచ్చినట్టు కనిపిస్తాయి.

సాధారణంగా హెమరాయిడ్స్ కొన్ని రోజుల్లో వాటంతట అవే తగ్గిపోతాయి. కొందరిలో ఈ సమస్య ఎక్కువ కాలం ఉంటుంది. పైల్స్‌కు చాలా రకాల చికిత్సలు ఉన్నాయి. కొంతమందికి లైఫ్‌స్టైల్ మార్పులతో పైల్స్ సమస్య పరిష్కారం అవుతుంది. పైల్స్‌ను తగ్గించడంలో పసుపు సమర్థవంతంగా పని చేస్తుందని నిపుణులు అంటున్నారు. పైల్స్ వల్ల కలిగే సమస్యలను తగ్గించే.. ఔషద గుణాలు పుసుపులో ఉన్నాయి.

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్, యాంటిట్యూమర్, యాంటిసెప్టిక్, యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్, యాంటీబయాటిక్, యాంటీకార్సినోజెనిక్ వంటి ఔషధ గుణాలు ఉన్నాయి. పసుపు జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని, పైల్స్ సమస్యను పరిష్కరిస్తుందని ఓ అధ్యయనం వెల్లడించింది.

**పసుపు, కలబంద..** అర టీస్పూన్ కలబందను, ఒక టీస్పూన్ పసుపుతో కలిపి ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయండి. కలబందన గుజ్జును, పసుపును నీటిలో కలిపి తాగినా.. పైల్స్ సమస్య పరిష్కారం అవుతుంది. కలబంద నొప్పిని తగ్గించడంలో సమర్థవంతంగా పని చేస్తుంది. పైల్స్ సమస్య ఉన్నవారు పసుపు కలిపి వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

**పసుపు, కొబ్బరి నూనె..** కొబ్బరి నూనె, సహజంగా తయారు చేసిన కొబ్బరి నూనె కలిపి.. హేమరాయిడ్స్ ఉన్న ప్రాంతంలో రాయండి. కొన్ని గంటల పాటు అలానే ఉంచండి. తర్వాత కడిగేయండి. కొబ్బరి నూనెలో అనాల్జేసిక్, యాంటీ ఇన్ఫమేటరీ ప్రభావాలు ఉన్నాయి. పైల్స్ నొప్పి , మంటను తగ్గించడానికి ఈ మిశ్రమం సమర్థవంతంగా పని చేస్తుంది.

**పసుపు, ఉల్లిపాయ..** 1 టీస్పూన్ పసుపును, అర టీస్పూన్ ఉల్లిపాయ రసం, 1-2 టీస్పూన్‌ల ఆవాల నూనెను కలిపి పైల్స్ ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయడం ద్వారా తక్షణ ఉపశమనం పొందవచ్చు. మీరు ఉల్లిపాయ రసంలో చిటికెడు పసుపు వేసి తాగినా మంచిదే. ఉల్లిపాయలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది పైల్స్ నొప్పి, వాపును తగ్గించడంతో పాటు రక్తస్రావం ఆపడానికి కూడా సహాయపడుతుంది.

**పసుపు, అవల నూనె..** పసుపును ఆవనూనెతో కలిపి, ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయడం వల్ల పైల్స్ వల్ల కలిగే రక్తస్రావం ఆగిపోతుంది. పసుపు, ఆవాల నూనెలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మెడిసినల్ గుణాలు దీనికి కారణం కావచ్చు. పసుపు, ఆవనూనె మిశ్రమాన్ని పైల్స్‌కు దివ్యౌషధంగా కొందరు భావిస్తారు.

## పాదాలలో దురదతో బాధపడుతున్నారా..



ఆధునిక జీవన శైలి కారణంగా చాలా మంది వివిధ రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ముఖ్యంగా బయట లభించే అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్లే ఇలాంటి సమస్యలకు గురవుతున్నారని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం చాలా మందిలో అరికాళ్ళలో దురద రావడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ సమస్య కారణంగా చాలా మంది రోజూ ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ దురద నుంచి ఉపశమనం పొందడానికి పలు రకాల అంశాలను పాటించాని నిపుణులు తెలుపుతున్నారు.

**అరికాళ్ళలో దురద ఎందుకు వస్తుంది?** అరికాళ్లలో దురదలు రావడానికి చాలా కారణాలు ఉండవచ్చు. పాదాలలో రక్త ప్రసరణ పెరగడం, శరీరంలో నీటి కొరత, అలెర్జీలు, మధుమేహం వల్ల కూడా ఇలాంటి సమస్యలు వస్తాయని నిపుణులు తెలుపుతున్నారు. చాలాసార్లు బూట్లు లేదా సాక్స్‌లను పదే పదే వినియోగించడం వల్ల పాదాలలో చెమటలు వచ్చి దురదకు కారణమవుతుంది.

**ఈ దురదను వదిలించుకోవడానికి ఇంటి నివారణలు:**

**1. ఆపిల్ సైడర్ వెనిగర్:** పాదాలలో తీవ్రమైన దురద ఉన్నప్పుడు.. ఖచ్చితంగా ఆపిల్ సైడర్ వెనిగర్ తాగండి. దానిలో ఉండే యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఈ సమస్యలపై చాలా ప్రభావవంతంగా పని చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్ తగ్గించడానికి సహాయపడుతుంది.

**2. ఉప్పు నీరు:** రాళ్ల ఉప్పును నీటిలో కలిపి తాగడం వల్ల అరికాళ్లలో దురద తొలగిపోతుందని నిపుణులు తెలుపుతున్నారు. ఇందులో కూడా యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది రక్త ప్రసరణను అదుపులో ఉంచి.. పాదాలలో మంటను తొలగిస్తుంది.

**3. పెరుగు :** పెరుగు తినడం ద్వారా అరికాళ్ళ దురదను కూడా మాయమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇందులో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇది పాదాల ఇన్ఫెక్షన్‌ను తగ్గించి.. శరీరంలోని అన్ని భాగాలకు చల్లదనం చేస్తుంది.

# నాటు సారా అనర్థాలపై అవగాహన



బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- చోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కెవి పాపునాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం బుచ్చయ్యపేట మండలంలోని పుణ్యంపూడి, చినభీమవరం, గొర్రెలపాలెం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి గ్రామ ప్రజలకు నాటు సారాయి తాగడం వలన కలిగే అనర్థాలు తెలియజేసి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం శేఖరం, పిసి ఎం. అప్పలనాయుడు, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):- ఈనెల 7న శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. మండల పరిషత్ అధ్యక్షులు బడుగు రమేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ సమావేశానికి జడ్పిటిసి వారా నూకరాజు, వైస్ ఎంపీపీలు సర్పంచులు అందరూ విధిగా రావాలని ఆయన కోరారు. మండల స్థాయి అధికారులు తమ దగ్గర ఉన్న పూర్తి సమాచారంతో తప్పనిసరిగా హాజరవ్వాలని ఆయన తెలిపారు.

# శ్రీ మత్స్య దేవత ఫౌండేషన్‌కు ప్రధమ బహుమతి



జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- ఈనెల 3,4 తేదీలలో హైదరాబాదులోని జరిగిన ఐ ఐ ఎం ఆర్ మిల్లెట్ కిసాన్ మేళాలో జి మాడుగుల మండలం శ్రీ మత్స్య దేవత ఫౌండేషన్ మొదటి బహుమతి దక్కించుకుంది. మంగళవారం నాడు హైదరాబాదులో నిర్వహించిన ఈ మేళా కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల నుంచి ఫౌండేషన్లు పాల్గొన్నాయి. అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలానికి చెందిన శ్రీ మచ్చ దేవత ఎఫ్ పి ఓ ఫౌండేషన్ కు ప్రధమ బహుమతి దక్కించుకుంది. ఈ సందర్భంగా ఐ ఐ ఎం ఆర్ డైరెక్టర్లు డాక్టర్ తార సత్యవతి. డాక్టర్ శ్రీనివాస్ బాబు చేతుల మీదుగా శ్రీ మత్స్య దేవత ఫౌండేషన్ డైరెక్టర్లు ఐసారం హనుమంతరావు. గబ్బడ చంద్రశేఖర్ అవార్డును అందుకున్నారు. మూడు రాష్ట్రాల నుంచి ఫౌండేషన్ లో పాటు పోటీపడి మొదటి బహుమతి అందుకోవడం చాలా ఆనందంగా ఉందని శ్రీ మత్స్య దేవత ఫౌండేషన్ డైరెక్టర్లు ఐసారం హనుమంతరావు, గబ్బాడి చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# నేడు గడియారం రామకృష్ణ శర్మ జయంతి



ప్రసిద్ధ కవి,పండితులు తెలంగాణ విమోచనోద్యమ నాయకులు ,గడియారం రామకృష్ణ శర్మ అనంతపురం జిల్లాలో 1919 మార్చి 6 న జన్మించారు.మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ లో స్థిరపడ్డారు.1947 ఆగస్ట్ 15 నుండి ప్రారంభమై హైదరాబాద్ సంస్థాన సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించారు.ఆ సమయంలో అజ్ఞాతంలో ఉంటూ భాగ్యనగర్ రేడియో పేరుతో రేడియో ప్రసారాలు ప్రారంభించారు.నిజాం వ్యతిరేక ప్రచార ఉద్యమాన్ని ఉధృతం చేశారు1954 లో ఆలంపురం దేవాలయ ధర్మకర్త సంఘానికి ఆధ్యక్షులై 1954 వరకు బాధ్యతలు నిర్వహించి ఆ దేవాలయం ఈనాటికి గొప్ప దర్శనీయ స్థలంగా ఉండేందుకు కృషి చేసారు. శ్రీశైలం ప్రాజెక్ట్ కమిటీలో ఆలంపూర్ దేవాలయ ప్రతినిధి సభ్యుడిగా రెండు దశాబ్దాలు పనిచేసి విశేష సేవలందించారు.ఈ సమయంలో శ్రీశైలం ప్రాజెక్ట్ వల్ల ముంపునకు గురైయ్యే ప్రాంతాలలోని ఆలంపూర్ దేవాలయాన్ని తిరిగివేరే చోట పునర్నిర్మించడంలో వీరి పాత్ర ఎనలేనిది.దేవాలయం తో పాటుగా ఆలంపూర్ గ్రామాన్ని కూడా రక్షించేందుకు కంకణం కట్టుకుని ఊరి చుట్టూ రెండు కిలోమీటర్ల పొడవునా రక్షణకుడ్యం కట్టించారు.వీరు లేకపోతే ఈనాటికి ఆలంపూర్ దేవాలయం ప్రజలకు గుర్తుండేది కాదేమో ! వీరి స్వీయ చరిత్ర "శతపత్ర"నికి 2007 లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ లభించింది.పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందినవీరు 2006 జులై 25 న కన్నుమూసారు.

డా.జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108.

# సర్వేలు వేగవంతం చేయండి



జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- జిల్లా లో జరుగుతున్న అన్ని రకాల సర్వేలు నిర్దేశిత సమయం లో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ ఆదేశించారు. వీసి సమావేశ మందిరం లో ఐటిడిఏ పిఒ లు, 22 మండలాల ఎంపిడిఒలతో వీక్లీ డెవలప్మెంట్ పై వర్చ్యువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏంఎస్ఎంఇ, మిస్సింగ్ సిటిజన్స్, ఆధార్ నమోదు లేని పిల్లలు, జనన మరణాల ఆలస్య నమోదు, స్కూల్ టాయిలెట్ తనిఖీ, వర్క్ ఫ్రమ్ హెూం , పి 4 , తదితర సర్వేలు వేగంగా పూర్తి చేయాలని ఎం పి డి ఒ లను ఆదేశించారు. జిల్లాలో ఏంఎస్ఎంఇ సర్వేలో 70 శాతం సర్వే పూర్తి అయిందని ఇంకా 30 శాతం త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. వర్క్ ఫ్రమ్ హెూం సర్వేలో భాగంగా సర్వే చేసే విధానాన్ని వివరించారు.వారం లోగ సర్వే పూర్తిచేయాలని హెచ్చరించారు.వర్క్ ఫ్రమ్ హెూం సర్వే వల్ల మన నిరుద్యోగ గిరిజన యువతకు ఉపయోగం ఉన్నందున సర్వే జాగర్తగా చేయాలిని తెలిపారు. జిల్లాలో ఆదార్ నమోదు లేని పిల్లలు 68వేలు ఉండగా 35 శాతం పూర్తియినందున సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. లేట్ బర్త్ మరియు డెత్ నమోదల సర్వేలో వెనకబడి ఉన్నామని తెలిపారు.పంచాయతి సెక్రెటరి, డిజిటల్ అసిస్టెంట్, క్షేత్ర స్థాయి సిబ్బందికి వీక్లీ టార్గెట్స్ పెట్టి వేగవంతం చేయాలని సూచించారు. అందరు ఎం పి డి ఒ లు వారం లో కనీసం నాలుగు సచివాలయాలు సందర్శించాలని ఆదేశించారు.స్కూల్ టాయిలెట్ తనిఖీ లో భాగంగా ప్రతి వారం లో రెండు సార్లు వెల్ఫేర్ అసిస్టెంట్లు తనిఖీ చేసి ఫొటోస్ యాప్ లో అప్లోడ్ చేయాలనీ తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు తనిఖీలు చేయలేని యడల షోకాజ్ నోటీసు జారి చేస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన పి 4 సర్వే ను మన జిల్లా లో మార్చి ఎనిమిది నుండి పద్దెనిమిది వరకు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి మార్చ్ 27 లోగా తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సర్వే లో ఎటువంటి అవకతవకలు లేకుండా స్రక్ర మంగా చేయాలనీ సూచించారు. పూరోగతి తక్కువ గా వున్న మండల అధికారులపై ఆగ్రహించం వ్యక్తం చేసారు.

ఈ కర్యక్రమం లో ఐటిడిఎపిఒలు మరియు 22 మండలాల ఎం పి డి ఒ లు, గ్రామ సచివాలయ నోడల్ అధికారి పి ఎస్ కుమార్ మరియు సి పి ఒ ఎస్ ఎస్ ఆర్ కె పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల హక్కులు - చట్టాలపై రేపు రాష్ట్ర స్థాయి సదస్సు

విశాఖపట్నం (విశాఖ సమాచారమ్): మత్స్యకారుల హక్కులు, చట్టాలు, నాయకత్వ లక్షణాలు అనే అంశంపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు ఫిష్ కాన్ రాష్ట్ర అధ్యక్షుడు సూరాడ రాజారావు, రాష్ట్ర ప్రధాకార్యదర్శి కదిరి పోలరాజు, డైరక్టర్ అర్జిల్లి దాసు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక బీచ్ రోడ్డు, ఎట్క ఏం సీ ఏ పక్కన ఉన్న, యూత్ హాస్టల్ కాన్ఫరెన్స్ హాలులో శు క్రవారం ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు రిజిస్ట్రేషన్లు, 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటన్నర వరకు హక్కులు, చట్టాలు నాయకత్వ లక్షణాలు అనే అంశాలపై నిపుణులు ప్రసంగిస్తారని తెలిపారు. రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు గ్రూపు చర్చలు,ప్రెజెంటేషన్ లు ఉంటాయని చెప్పారు

4 గంటల నుండి 5 గంటల వరకు ఫిష్ కాన్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమీక్షా సమావేశం ఉంటుందని వివరించారు. రాష్ట్ర స్థాయి వర్క్ షాపున కు 50 మంది మత్స్యకార ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.

# మ్యుటేషన్ల ప్రక్రియ వేగవంతం చేయండి

## జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె.. అభిషేక్ గౌడ



జి.మాడుగుల/పాడేరు, (విశాఖ సమాచారమ్):- మ్యుటేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి సబ్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో రెవెన్యూ సదస్సులలో స్వీరించిన ఫిర్యాదులు, భూ సమస్యలు పరిష్కారం, రైతుల రిజిస్ట్రేషన్, భూ సర్వే, మ్యుటేషన్లపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల సర్వేకు సహకరించని సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని సబ్కలెక్టర్లకు సూచించారు. తాహశీల్దారులు కార్యాలయాలకు హాజరు కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తాహశీల్దారులు రైతు సదస్సులో స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రైతుల రిజిస్ట్రేషన్ నిర్దిష్టమైన సమయానికి పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, (వర్చువల్ ) రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, డి ఆర్ ఓ కె. పద్మలత, సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు, 22 మండలాల తాహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



నాతవరం, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా బుధవారం నాతవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా, స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై ఎస్సై చింతల భీమరాజు కి అవసరమైన సూచనలు అందించారు.స్టేషన్ ప్రాంగణంలో సీజ్ చేసి ఉంచిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకుని, వాటికి సంబంధించిన కేసుల వివరాలను ట్యాగ్ చేయాలని ఆదేశించారు.అలాగే, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు (డైనమిక్ చెకింగ్) నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే, గంజాయి అక్రమ రవాణా సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ 1972 ద్వారా సమాచారం అందించాలనే విషయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

**సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన**

సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు.అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పోలీసులు తరచూ పర్యటించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.నాతవరం పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని జిల్లా ఎస్పీ సందర్శించి, భవనం నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. స్టేషన్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నాతవరం ఎస్సై చింతల భీమరాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):- రైతు మేలే కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల టిడిపి పార్టీ కార్యాలయంలో ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళన చేయడంతో ఆయన సమాధానమిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వైసీపీని తిరస్కరించిన నాయకులు మాత్రం ప్రజలను మధ్య పెట్టే కార్యక్రమాలు చేయడం దారుణమన్నారు.హెూం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో ప్రతి ధాన్యం గింజను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు.ఈ విషయంపై అధికారులతో మాట్లాడటం జరిగిందని త్వరలో ప్రతి గింజను కూటమి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులకు బడ్జెట్లో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగడంతో వైసీపీకి మనుగడ ఉండదని చూసి ఓర్వలేకే ప్రజలను మభ్యపెడుతూ రెచ్చగొడుతున్నారు అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజలా లక్ష్మణారావు, వైబోయన రమణ, దార్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు అడ్డుకట్టవేయాలి

కాకినాడ, విశాఖ సమాచారమ్:- జిల్లాలో పలు చోట్ల ఆకతాయి యువకులు రెచ్చిపోతున్నారు.

దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లతో ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. ఎటుచూసినా విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సేవించి స్వైరవిహారం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఒకప్పుడు గోదావరి జిల్లాలంటే ప్రశాంతతకు, ప్రేమాభిమానాలకు పుట్టినిల్లు అనేవారు. కానీ ఇప్పుడు ఆకతాయిలు పెరిగిపోతున్నారు. డ్రగ్స్ అరికట్టడంలో పోలీసులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. హెూం మంత్రి అనిత డ్రగ్స్, గంజాయిని నిర్మూలించడానికి కమిటీని వేయడం మంచిదే. పోలీసు శాఖలో ఉనతాధికారుల నుండి కింది స్థాయి అధికారుల వరకు ఉక్కు పాదం మోపి అరికడతేనే ఈ సమస్య సమసిపోతుందని కాకినాడ జిల్లా ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# 'కొనుగోలు' శక్తి!

దేశంలోని వంద కోట్ల మందికిపైగా ప్రజలు వస్తు, సేవలకు వినియోగదార్లయ్యేందుకు వారికి కొనుగోలు శక్తి లేదని బ్లూమ్ వెంచర్స్ ఇటీవల వెల్లడించిన నివేదికతో అయినా మన పాలకులు కళ్లు తెరుస్తారేమో చూడాలి. 'భారత్ వెలిగిపోతోంది' అంటూ పాలకవర్గాలు పదేపదే ఊదర గొడుతుంటే అదేం లేదు మెజారిటీ భారత దేశం కునారిల్లిపోతోంది అని ప్రజానుకూల ఆర్థికవేత్తలు చెబుతూనే వున్నారు. మార్కెట్ పరిస్థితిని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి వాస్తవాలను వివరిస్తూ ప్రపంచ బడా కార్పొరేట్లకు మార్గనిర్దేశనం చేసేలాంటి బ్లూమ్‌బెర్గ్ సంస్థ నుండి ఇటువంటి నిర్ధారణలు వెల్లడయ్యాకనైనా వారికి తత్వం బోధపడుతుందా! దేశ జనాభాలోని 30 కోట్ల మంది తమ ఆహార ఖర్చులకు, అత్యవసర ఖర్చులకూ అవసరమైన డబ్బు మాత్రమే ఉంటోందని నివేదిక పేర్కొన్నది. ఇక మిగిలిన 13-14 కోట్ల మంది మాత్రమే మార్కెట్‌లో ఏవైనా సరుకులు లేదా ఖరీదైన సేవలకు వినియోగదారులగా ఉన్నారని తేల్చి చెప్పింది. అంటే దేశ జనాభాలో దాదాపు పది శాతం మంది మాత్రమే! కాబట్టి అత్యధిక మంది ఆదాయాలు కుంగిపోయి అలా అలా దిగజారుతున్నారనీ, కొద్ది మంది మాత్రమే అధికాదాయాలతో సంపన్నులవుతున్నారని స్పష్టమవుతోంది. ఆర్థిక వృద్ధిలో ఇది ప్రగతిశీల ఆర్థికవేత్తలు వివరిస్తున్న ఇంగ్లీషు అక్షరం 'కె' నమూనాను వ్యక్తం చేస్తోంది కదా! కోవిడ్‌తో ఆర్థిక వ్యవస్థ దెబ్బ తిన్నదనీ అయితే అది మరింత పుంజుకొని, ఇంగ్లీషు అక్షరం 'వి' నమూనాలో పైకెగుస్తుందనీ, అందుకే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ అంటూ నీతి ఆయోగ్ మొదలు ప్రధాని మోడీ వరకు గొప్పలు చెప్పారు. అది తప్పని బ్లూమ్‌బెర్గ్ వెంచర్స్ తాజా



నివేదిక కూడా తేల్చి చెప్పింది.

కాబట్టి ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి ఇప్పుడు కావలసింది ప్రజల కొనుగోలు శక్తి పెరగడం. అది కూడా సామాన్యులు, నిరుపేదలకు ఆదాయాలు వస్తేనే వినిమయం పెరుగుతుంది. ఎందుకంటే పేదవారికి వచ్చే ప్రతీ రూపాయినీ వారు ఖర్చు చేస్తారు. అదే సంపన్నులకు వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని మాత్రమే వారు వినిమయం కోసం ఖర్చు చేస్తారు. మార్కెట్‌లో తగినంత డిమాండ్ ఉన్నప్పుడే పెట్టుబడిదారులు పెట్టుబడులతో ముందుకొస్తారు తప్ప సమ్మిట్‌లు, ప్రెజెంటేషన్లతో మాత్రమే కాదు. స్థూల వినిమయం తగ్గుతున్నప్పుడు వారు పెట్టుబడులు అదనంగా పెట్టడానికి ముందుకు రారు. దాని వలన సంక్షోభం మరింత ముదిరిపోతుంది. 1930 దశకానికి చెందిన ప్రముఖ ఆర్థికవేత్త కీన్స్ పెట్టుబడిదారీ వ్యవస్థకు సమర్థకుడు. ఈ సంక్షోభం ముదిరితే అది పెట్టుబడిదారీ వ్యవస్థనే కూల్చివేసే తిరుగుబాట్లకు దారి తీయవచ్చునని ఆయన భయపడ్డాడు. పెట్టుబడిదారీ వ్యవస్థను కాపాడుకోవాలంటే స్థూల డిమాండ్‌ను పెంచాల్సిందేనని, అందుకు ప్రభుత్వాలే పూనుకోవాలని సూచించాడు. అనాడు మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచం ఆ దిశగా నడిచింది కూడా. అప్పుడు ముందుకొచ్చిందే శ్రేయోరాజ్య భావన కూడా! కాని ప్రస్తుత పెట్టుబడిదారీ ప్రపంచంలో సరిగ్గా కీన్స్ చెప్పినదానికి భిన్నమైన దిశగా జరుగుతోంది. దీని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉండబోతున్నాయి.

ఇప్పుడు దేశం ముందుకెళ్లాలన్నా, ఆర్థిక వ్యవస్థ సంక్షోభం మరింత ముదరకూడదనుకున్నా ప్రజల ఆదాయాలు పెంచడం తప్పనిసరి. అందుకు ప్రభుత్వ వ్యయం పెంచడమే సరైన పరిష్కారం. అందుకనుగుణమైన చర్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలి. రైతు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. ప్రజా బాహుళ్యానికి అటు పని, ఇటు ఆదాయాలతోపాటు ప్రజల సంపద పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనులను విస్తారంగా చేపట్టాలి. పట్టణ ప్రాంతాలకు కూడా ఉపాధి చట్టాన్ని విస్తరించాలి. ప్రభుత్వాలు మౌలిక వసతుల కల్పనపై ఖర్చు పెంచాలి. శ్రామికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. కనీస వేతనాలను గ్యారంటీ చేయాలి. ఇటువంటి చర్యల ద్వారా ప్రజలందరి చేతుల్లోకి డబ్బు వస్తేనే మార్కెట్‌లో వస్తు, సేవలను వారు వినియోగిస్తారు. అప్పుడే ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తుంది. ఈ దిశగా పాలకులు ఆలోచించాలి. లేకపోతే అందుకు ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి పెంచాలి. బ్లూమ్‌బెర్గ్ వెంచర్స్ నివేదిక నుండి తీసుకోవలసిన గుణపాఠం ఇదే!

# పారిశుద్ధ్య పనుల నిర్వహణను నిత్యం పర్యవేక్షించండి

## జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** నగర పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుద్ధ్య పనుల నిర్వహణను నిత్యం పర్యవేక్షించాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ మరియు జిల్లా విశాఖ కలెక్టర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో భాగంగా జోన్ 2 పరిధిలో జోడుగుళ్ళ పాలెం నుండి నుండి గీతం కాలేజీ ,ఋషికొండ తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోడుగుళ్ళ పాలెం నుండి ఋషికొండ వెళ్లే మార్గంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, రోడ్లపై వ్యర్థాలు లేకుండా చూడాలని, రోడ్డుపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని, కేబుల్ వైర్ల కొరకు తీసిన గోతులను పూడ్చేందుకు కొంతకాలం పట్టినట్లయితే ఆ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సెంటర్ మీడియన్ లలో ఒరిగిన గ్రిల్స్ నకు మరమ్మత్తులు చేపట్టి వాటిని సరిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగిసినందున కూడళ్ళ లో పలునాయకుల విగ్రహాలకు ఉన్న ముసుగులను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ హైలాండ్లలో , ప్రధాన జంక్షన్ లలో ఉన్న మొక్కలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, సెంటర్ మీడియన్ లలో ఎండిపోయిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అలాగే మొక్కలను ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేయాలని డిడిహెచ్ దామోదర రావుకు ఆదేశించారు. నగర పరిశుభ్రత, సుందరీకరణ దృష్ట్యా పారిశుధ్య పనుల నిర్వహణలో నిరంతరం పర్యవేక్షించాలని, ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ , తరలింపు ,తడి వ్యర్థాలనుండి ఎరువు తయారీ వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక దృష్టిని సారించాలని తద్వారా బహిరంగ ప్రదేశాలు, రోడ్లు నిత్యం పరిశుభ్రత కలిగి ఉంటాయని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి కు కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ శివప్రసాద్ రాజు, 2,3,4 జోనల్ కమిషనర్లు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, డిడిహెచ్ ఎమ్.దామోదర రావు, పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ఏసిపి తిరుపతిరావు ,ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్‌కు ఉప్పల్ స్టేడియం ముస్తాబు

- అభిమానులకు ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు
- టిక్కెట్ల విక్రయంలో పారదర్శకత పాటించాలని ఆదేశం
- హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):-** ఐపీఎల్-18వ సీజనకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు వెల్లడించారు. మంగళవారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) యాజమాన్యంతో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఐపీఎల్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఐపీఎల్ పాలకమండలి నిబంధనల ప్రకారం అభిమానులకు ఎలాంటి ఇబ్బందలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఎస్ఆర్‌హెచ్ సిబ్బందిని ఆదేశించారు. గత ఏడాది కార్పొరేట్ బాక్సుల్లోని ఏసీలు, వాష్‌రూమ్స్ వల్ల కొన్ని చోట్ల తలెత్తిన సమస్యలు ఈసారి పునరావృతం కావద్దని సూచించారు. టిక్కెట్ల విక్రయం పూర్తి పారదర్శకంగా జరగాలని, స్టేడియంలో విక్రయించే ఆహార పదర్థాలు నాణ్యత బాగుండాలని, అధిక రేట్లకు విక్రయించవద్దని చెప్పారు. అనంతరం డ్రెసింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో జరుగుతున్న పనులను ఉపాధ్యక్షుడు దల్జిత సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్, కౌన్సిలర్ సునీల్ కుమార్ తో కలిసి జగన్ మోహన్ రావు పర్యవేక్షించారు. ఈ సమావేశంలో బీసీసీఐ నుంచి వైభవ్, యువరాజ్, హెచ్‌సీఏ సీఈఓ సునీల్, ఎస్ఆర్‌హెచ్ నుంచి శరవణన్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖిలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం త్వరలో అఖిలపక్ష సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ త్వరలో ఆరు జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఇతర నాయకులతో కలిసి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిశాక తేదీ ప్రకటిస్తామని ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఏడు జిల్లాల (శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ) లాయర్లతో ఒక సదస్సును ఏర్పాటు చేసి వారి ఇందుకు మద్దతు కూడగట్టామని పేర్కొన్నారు.భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై అఖిలపక్ష సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.ప్రజా ప్రతినిధులు, ఇతర నేతల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి ఈ ఆరు జిల్లాల ప్రజాభిష్టాన్ని వివరించనున్నట్లు తెలియజేశారు. హైకోర్టు బెంచ్ కోసం తాము చేస్తున్న కార్యక్రమాలకు అన్ని వర్గాలు తమ మద్దతు,సహకారం ఇవ్వాలని బెవర సత్యనారాయణ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.


# వడ్డాదిలో పశువుల పాకలు వరికుప్పలు అగ్నికి ఆహుతి





**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** బుచ్చయ్యపేట మండలంవడ్డాది కస్పా పొలాలు వద్ద పశువుల పాకలు, వరి కుప్పలు,టైరు బండి దగ్ధమయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి దాటాక ఈ దురాగాతనానికి పాల్పడి ఉంటారని బాధితులు ఆరోపిస్తున్నారు. బుధవారం తెల్లవారుజాముకి మొత్తం ఖాళీ అయ్యాయి. చోడవరం అగ్నిమాపక సిబ్బంది చేరుకునే లోపే జరగాల్సిన నష్టం అంతా జరిగి పోయింది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన కుబిరెడ్డి ప్రకాష్, దొరబాబు, ఈశ్వరరావు, లింగంపల్లి శోభన్ బాబుకు చెందిన 2 ధాన్యం కుప్పలు, పాకలో నిల్వ ఉంచిన 30 బస్తాల ధాన్యం పశువుల పాకలు, టైరు బండి దగ్ధం అయ్యాయి. ఎద్దులకు గాయాలు అయ్యాయి. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం సంభవించడంతో బాధిత కుటుంబ సభ్యులు లబోదిబో మంటున్నారు. ఏడాది కాలం పాటు కష్టపడి పండించిన పంట అంతా అగ్నికి ఆహుతి అవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. పాకలు, కుప్పలు దూరంగా ఉన్నప్పటికీ మంటలు అంటుకోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరో కావాలనే నిప్పు అంటించి ఉంటారని బాధితులు ఆరోపించారు. స్థానిక ఎస్సై ఏ శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల నుండి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దర్యాప్తు చేపట్టాలని గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక కూటమి నేతలు దొండా నరేష్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు, వైసీపీ నేత జడ్పిటిసి దొండా రాంబాబు తదితరులు ఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Office (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77970.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.